అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు
ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షర కలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షర కలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షర కలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
'అక్షర కలం' తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల
వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు,
యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 222 | 21-09-2025 ఆదివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## భారతీయుల నెత్తిన ట్రంప్ మరో పిడుగు

- హెచ్-1బి వీసాల రుసుము భారీగా పెంపు
- ఏటా లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు
- వీసా కావాలన్నా..రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే
- నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు
- ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్

వివరాలు 3లో..

# విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

- అదే మనకు అతిపెద్ద శత్రువు
- విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం
- ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక

హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు.





వార్త 2లో

## అమెరికా పోలీస్ కాల్పుల్లో తెలంగాణ వాసి మృతి

**కాలిపోర్నియా, అక్షరకలం ప్రతినిధి**

:తెలంగాణకు చెందిన 29 ఏళ్ల మహ్మద్ నిజాముద్దీన్ అనే వ్యక్తి అమెరికాలోని కాలీఫోర్నియాలో జరిగిన పోలీసులు కాల్పుల్లో మృతి చెందాడు. సెప్టెంబర్ 3వ తేదీన తన రూమ్‌మేట్‌తో జరిగిన గొడవ తర్వాత శాంటాక్లారా పోలీసులు అతడిని కాల్చి చంపారు. ఆ కాల్పుల ఘటనకు ముందు నిజాముద్దీన్ సోషల్ మీడియాలో చేసిన ఓ పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాను జాతి విద్వేషం, వివక్షకు గురైనట్టు- నిజాముద్దీన్ ఆరోపించాడు.

## రహదారి భద్రత పేరిట ప్రజలపై భారమా

- వాహనాలు కొంటే పన్ను వేయడమా
- రేవంత్ సర్కారు తీరుపై మండిపడ్డ కెటిఆర్



పెరిగిపోతున్న ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలిస్తే వాటిని అమలు చేయాల్సింది పోయి, వాహన కొనుగోలుదారులపై భారం మోపడం దారుణమని కెటిఆర్ మండిపడ్డారు. ఇది ముఖ్యమంత్రి ప్రజావ్యతిరేక వైఖరికి నిదర్శనం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్ర బడ్జెట్ నుంచి రోడ్ సేఫ్టీకి నిధులు కేటాయించి భద్రతా ప్రమాణాలను పెంచకుండా ఇలా అమాయక ప్రజలపై భారం మోపడం అత్యంత దారుణం అని కేటీ-ఆర్ మండిపడ్డారు.

వార్త 2లో

## వీసా ధరల పెంపు మోడీదే పాపం: రాహుల్

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**



హెచ్ 1బీ వీసాలకు సంబంధించి లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము ఉత్తర్వులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ సంతకం చేయడం, ఆ ఉత్తర్వులు ఈనెల 21వ తేదీ నుంచి అమల్లోకి రానుండటంపై విపక్ష కాంగ్రెస్ పార్టీ విమర్శల దాడి చేసింది. ఈ పరిణామంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తప్పుపట్టారు. ట్రంప్ తొలిసారి దేశధ్యక్షుడుగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని ట్రంప్ దృష్టికి తీసుకురాకపోవడంపై మోదీని తాను 2017లోనే ప్రశ్నించానని రాహుల్ గుర్తుచేశారు.

## ఓట్ల చోరీకి..బోగస్ ఓట్లకు తేడా తెలియదు

- శ్యామ్ పిట్రోడా డైరెక్షన్ వల్లే ఈ సమస్య
- రాహుల్ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు
- రేవంత్‌కు కిషన్‌రెడ్డి ఫోబియా పట్టుకుందని ఎద్దేవా



రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రతి విషయంలో కేంద్రపై నెపం వేస్తోందన్నారు. అధికారుల కొరతతో పాలనలో శూన్యత నెలకొంది. గ్రూప్ వన్ సమస్యతో సెలెక్ట్ అయినవారూ, కాలేని వారూ బాధపడుతున్నారని అన్నారు.

వార్త 2లో

2 లో..



## వీసా ధరలు విపరీతంగా పెంపు..మోడీకి ట్రంప్ రిటర్న్ గిఫ్ట్

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎద్దేవా

## బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్, కేసీఆర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని ఉద్ఘాటించారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా చేసుకోవాలని ఆకాంక్షించారు సీఎం రేవంత్‌రెడ్డి.తెలంగాణ సామూహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకూ తొమ్మిది రోజుల పాటు ఆట పాటలతో అందరూ వైభవంగా ఈ పండుగను జరుపుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని గౌరమ్మను సీఎం రేవంత్‌రెడ్డి ప్రార్థించారు సీఎం రేవంత్‌రెడ్డి.



### తెలంగాణ అస్తిత్వానికీ ప్రతీక బతుకమ్మ: కేసీఆర్

రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు కేసీఆర్ ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి బతుకమ్మ తరతరాల ప్రతీకగా నిలిచిందని, పూలను దేవతగా కొలిచేదే బతుకమ్మ పండుగ అని ఉద్ఘాటించారు. ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లో తెలంగాణ ప్రత్యేకతను చాటుతోందని తెలిపారు. ఆదివారం నుంచి ప్రారంభమవుతున్న ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు కేసీఆర్.

## 12 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఖరీదైన హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ అధికారులు నిర్వహించిన సోదాల్లో మొత్తం 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్ నుండి భారత్‌కు వచ్చిన ఒక మహిళా ప్రయాణికురాలుపై అధికారులు అనుమానం వ్యక్తం చేసితనిఖీలు నిర్వహించారు. చెక్‌ఇన్ లగేజీని పరిశీలించగా 6 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఆ మహిళకు సంబంధించిన మిస్సింగ్ లగేజీలో కూడా మరో 6 కిలోల గంజాయి బయటపడింది. ఇలా మొత్తంగా 12 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. ఈ గంజా యికి అంతర్జాతీయ మా ర్కెట్‌లో సుమారు 12 కోట్లు- విలువ ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# రహదారి భద్రత పేరిట ప్రజలపై భారమా

## వాహనాలు కొంటే పన్ను వేయడమా

## రేవంత్ సర్కారు తీరుపై మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

పెరిగిపోతున్న ప్రమాదాల నివారణకు రహదారి భద్రతా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలిస్తే వాటిని అమలు చేయాల్సింది పోయి, వాహన కొనుగోలుదారులపై భారం మోపడం దారుణమని కెటిఆర్ మండిపడ్డారు. ఇది ముఖ్యమంత్రి ప్రజావ్యతిరేక వైఖరికి నిదర్శనం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్ర బడ్జెట్ నుంచి రోడ్ సేఫ్టీకి నిధులు కేటాయించి భద్రతా ప్రమాణాలను పెంచకుండా ఇలా అమాయక ప్రజలపై భారం మోపడం అత్యంత దారుణం అని కేటీ-ఆర్ మండిపడ్డారు. హైడ్రా వంటి దిక్కుమాలిన విధానాలతో ప్రభుత్వ ఆదాయాలకు గండికొట్టి, ఇప్పుడు ఆ లోటు-ను పూడ్చలేక సామాన్య ప్రజలపై విరుచుకుపడటం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారి భద్రతా సెస్ పేరిట ఒక్కో కొత్త వాహనం కొనుగోలుపై ఏకంగా రెండు నుంచి పదివేల వరకూ అదనపు భారం వేయడం పేద, మధ్యతరగతికి చెందిన ప్రజానీకాన్ని దగా చేయడమే అని నిప్పులు చెరిగారు. రెండేళ్లు కావస్తున్నా ఇవ్వాల్సిన గ్యారెంటీ-లను గాలికొదిలేసి, చివరికి ప్రజల నుంచే ముక్కుపిండి రూ.270 కోట్లు- వసూలు చేసే కుట్రచేస్తే కాంగ్రెస్ సర్కారును ప్రజలు క్షమించరు. పైసా పైసా కూడబెట్టు-కుని, అప్పు చేసి మరీ వాహనం కొనుగోలు చేసే వారి జేబులు కొట్టే ఇలాంటి పన్నాగాలకు కాంగ్రెస్ సర్కారు ఇకనైనా స్వస్తి పలకాలి అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఓట్ల చోరీకి..బోగస్ ఓట్లకు తేడా తెలియదు

## శ్యామ్ పిట్రోడా డైరెక్షన్ వల్లే ఈ సమస్య

## రాహుల్ తీరుపై మండిపడ్డ రామచంద్రరావు

## రేవంత్‌కు కిషన్‌రెడ్డి ఫోబియా పట్టుకుందని ఎద్దేవా

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి ఫోబియా పట్టుకుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామ చందర్ రావు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన పనులు చేయకుండా ప్రతి విషయంలో కేంద్రపై నెపం వేస్తోందన్నారు. అధికారుల కొరతతో పాలనలో శూన్యత నెలకొంది. గ్రూప్ వన్ సమస్యతో సెలెక్ట్ అయినవారూ, కాలేని వారూ బాధపడుతున్నారని అన్నారు. రాష్ట్ర రాజకీయాలు, పాలన, జాతీయ పరిణామాలపై రామ చందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి పాలనపై విమర్శలు చేస్తూనే, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై కూడా తీవ్రంగా విరుచుకుపడ్డారు. రామ చందర్ రావు మాట్లాడుతూ.. శ్యామ్ పిట్రోడా ఇచ్చిన ట్రైనింగ్ కారణంగా రాహుల్ గాంధీ ఈ స్థితికి వచ్చారు. ఇప్పుడు 'ఓట్ల చోరీ' అనే కొత్త నాటకాన్ని తెరపైకి తెచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వాస్తవానికి ఓట్ల చోరీ ఏదీ లేదు. బోగస్ ఓట్లు- మాత్రం ఉన్నాయి. బోగస్ ఓట్లు- వేరు, ఓట్ల చోరీ వేరు. ఈ తేడా కూడా తెలియని రాహుల్ గాంధీ ఒకసారి ఓట్ల చోరీ అంటారు, ఇంకోసారి హైడ్రోజన్ బాంబ్ అంటారని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా.. 'సిబిఐ మీద మాకు నమ్మకం ఉంది. ప్రభుత్వం రాసిన లెటర్ ఇప్పటికే సిబిఐ ముందుంది. కఉ÷ూఆ ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగానే పీసీ ఘోష్ విచారణ చేపట్టారు. అయితే ఆ విచారణలో నిందితులు ఎవరు అన్నది తేల్చారా? విచారణ తర్వాత రాజకీయ నాయకులను ఎవరినైనా అరెస్ట్ చేశారా?' అని ప్రశ్నించారు. 'టె-ర్రరిజం, లెఫ్ట్ -టె-ర్రరిజం రెండూ ఒక్కటే. మావోయిస్టులతో చర్చలు అనేక సార్లు జరిగాయి. కానీ ఆ చర్చల వల్ల హింస తగ్గలేదు, పెరిగింది. హింస పెరగడం వల్లే ఆపరేషన్ కగార్ ముందుకు వచ్చింది. మావోయిస్టులతో చర్చలు జరపాలా వద్దా అన్నది కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది' అని స్పష్టం చేశారు.

# వీసా ధరలు విపరీతంగా పెంపు..మోడీకి ట్రంప్ రిటర్న్ గిఫ్ట్

## కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎద్దేవా

**న్యూఢిల్లీ అక్షరకలం ప్రతినిధి**

హెచ్ -1 బి వీసా దరఖాస్తుల వార్షిక రుసుము లక్ష డాలర్లకు విధించాలనే అమెరికా నిర్ణయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఇది మోడీ ఇటీవల జరుపుకున్న పుట్టినరోజు సందర్భంగా ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అని ఖర్గే అభివర్ణించారు. 'మీరందుకున్న రిటర్న్ గిఫ్ట్‌లతో భారతీయులు బాధపడుతున్నారు. మీ అబ్కి బార్ ట్రంప్ సర్కార్ ప్రభుత్వం నుండి ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్. హెచ్ 1- బి వీసా లక్ష డాలర్ల పెంపు వల్ల భారతీయ టెక్ కార్మికులను తీవ్రంగా దెబ్బతీసింది. అమెరికాలో హెచ్ -1బి వీసా హోల్డర్లలో 70 శాతం మంది భారతీయులే' అని ఖర్గే శనివారం తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత జాతీయ ప్రయోజనాలే అత్యున్నతమైనవి. బేర్ హగ్స్, హాలో నినాదాలు, మోడీ.. మోడీ అని జపించేలా చేయడం విదేశాంగ విధానం కాదు. విదేశాంగ విధానం అంటే.. మన జాతీయ ప్రయోజనాలను కాపాడడం. భారతదేశాన్ని మొదటి స్థానంలో ఉంచడం. జ్ఞానం, సమతుల్యతతో స్నేహాలను నడిపించడం. దీనిని మన దీర్ఘకాలిక స్థితిని దెబ్బతీసే ప్రమాదం ఉన్న ఉపరితల ధైర్యసాహసాలకు తగ్గించలేము' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. పెహల్గామ్ దాడి సందర్భంగా భారత్ తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ సమయంలో.. భారత్ - పాకిస్తాన్‌ల మధ్య యుద్ధాన్ని తానే ఆపినట్లు- ట్రంప్ పదేపదే చెబుతున్నారు. భారత్ ఎగుమతులపై 50 శాతం సుంకాలు విధించారు. దీంతో దాదాపు పది రంగాల్లో భారత్ 2.17 లక్షల కోట్ల డాలర్లు నష్టపోయినట్లు- అంచనా వేయబడిందని ఖర్గే పోస్టులో పేర్కొన్నారు. భారతీయ అవుట్‌సోర్సింగ్‌ను లక్ష్యంగా చేసుకుని చాబహార్ పోర్టు మినహాయింపు ఎత్తివేయడతో మన వ్యూహాత్మక ప్రయోజనాలకు నష్టం వాటిల్లింది. భారతీయ వస్తువులపై వందశాతం సుంకం విధించాలని ఇయు ఇచ్చిన పిలుపు కూడా అంతే అని ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శించారు.



# విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

## అదే మనకు అతిపెద్ద శత్రువు

## విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం

## ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక

**గాంధీనగర్, అక్షరకలం ప్రతినిధి**








హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే అన్నింటికన్నా పెద్ద శత్రువని మోడీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది. మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు- ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవా ళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

# ఉద్యోగాల ఆశతో ఇరాన్ తీసుకెళ్లి కిడ్నాప్

## డబ్బుల కోసం బెదిరించి..లూటీ

## ఇలాంటి వారి ట్రాప్‌లో పడొద్దన్న విదేశాంగశాఖ

**న్యూఢిల్లీ అక్షరకలం ప్రతినిధి**

ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశపెట్టి.. భారతీయ పౌరులను ఇరాన్ తీసుకెళ్లి కిడ్నాప్ చేసిన ఘటనలు ఇటీవల వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా వీటిపై భారత విదేశాంగశాఖ స్పందించింది. అలాంటి ట్రాప్‌లలో పడొద్దని హెచ్చరికలు జారీ చేసింది. 'భారతీయ పౌరులకు ఉద్యోగం ఇప్పిస్తామని, ఇరాన్ వెళ్లమని.. ప్రలోభాలకు గురిచేసిన కేసులు ఇటీవల కొన్ని వెలుగు చూశాయి. ఇరాన్‌కు చేరుకున్నాక వారిని క్రిమినల్ ముఠాలు కిడ్నాప్ చేశాయి. వారిని విడుదల చేయాలంటే డబ్బులు ఇవ్వాలని బాధిత కుటుంబాలను డిమాండ్ చేస్తున్నాయి. ఇలాంటి ఉద్యోగ ఆఫర్ల విషయంలో కచ్చితమైన అప్రమత్తత పాటించాలని భారతీయులను కోరుతున్నాం. పర్యాటక ప్రయోజనాల కోసం మాత్రమే ఇరాన్ ప్రభుత్వం భారతీయులకు వీసా రహిత ప్రవేశాన్ని అనుమతిస్తోందనే విషయాన్ని గమనించాలి. ఉపాధి లేదా ఇతర ప్రయోజనాల కోసం ఇరాన్ వెళ్లాలని సూచించే ఏజెంట్‌లు క్రిమినల్ ముఠాలతో కుమ్మక్కై ఉండవచ్చు. కాబట్టి వారి ట్రాప్‌లో పడకుండా.. అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం' అని విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ హెచ్చరించారు. ఆస్ట్రేలియాలో ఉద్యోగం వస్తుందనే ఆశతో వెళ్లిన కేరళకు చెందిన ఓ వ్యక్తిని ఇరాన్‌లో ఓ ముఠా కిడ్నాప్ చేసిన సంగతి తెలిసిందే. హరియాణాలో ఇమిగ్రేషన్ సేవలు అందిస్తున్నట్లు- అమన్ అనే వ్యక్తి కేరళకు చెందిన హిమాన్షు మాథుర్‌కు పరిచయమయ్యాడు. ఆస్ట్రేలియాలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి.. కొంత డబ్బు తీసుకొని ఇరాన్ తీసుకెళ్లాడు. అక్కడ ఓ గ్యాంగ్ వీరిని కిడ్నాప్ చేసింది. అమన్ కూడా ఆ గ్యాంగ్‌లో భాగమేనని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత మాథుర్ కుటుంబానికి కిడ్నాపర్‌లు ఫోన్ చేసి రూ.కోటి డిమాండ్ చేయగా.. చివరకు రూ.20 లక్షలు తీసుకొని విడుదల చేశారు. అంతకుముందు కూడా ముగ్గురు భారతీయ యువకులు టెహ్రాన్‌లో ఇలానే కిడ్నాప్‌కు గురయ్యారు. ఉద్యోగం కోసం ఏజెంట్ల సాయంతో దిల్లీ మీదుగా ఆస్ట్రేలియాకు బయలుదేరిన యువకులను ఇరాన్‌లో ఓ ముఠా వారిని కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేసింది. ఇరాన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి పోలీసుల సాయంతో బందీలుగా ఉన్న యువకులను విడిపించారు.

# ఒక తలుపు మూసుకుంటే...మరోటి తెరిచే ఉంటుంది

## హెచ్-1 బి వీసాల రుసుము పెంపుపై రాధికాగుప్తా

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఒక తలుపు మూసుకుంటే.. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ఎన్నో తలుపులు తెరుచుకుంటాయి. 2025 నాటి భారతం.. 2005 నాటికంటే ఎంతో ఉత్తేజకరంగా ఉందని తన అనుభవాన్ని ఎడెల్‌వీస్ మ్యూచువల్ ఫండ్ సీఈఓ రాధికాగుప్తా వెల్లడించారు. హెచ్-1బీ వీసా ఫీజును డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం పెంచిన వేళ రాధికాగుప్తా స్పందించారు. అమెరికాలో భారతీయ విద్యార్థులకు మారిపోతున్న అవకాశాల గురించి మాట్లాడారు. తాను 2005లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన సమయంలో హెచ్-1బీ వీసా నిబంధనలు అంతర్జాతీయ విద్యార్థులకు ఎంతో అనుకూలంగా ఉండేవని గుర్తు చేసుకున్నారు. 2008లో సంభవించిన ఆర్థికమాంద్యంతో అంతా మారిపోయింది. అది ఎంతో మంది జీవితాలను మలుపు తిప్పింది. ఆ సమయంలో భారతీయ విద్యార్థులు కొందరు స్వదేశానికి తిరిగివచ్చారు. వీసా ఉన్నవారుకూడా అలాగే చేశారు. అలా తిరిగి వచ్చినవారు భారత్‌లో సంతృప్తికరమైన జీవితాన్ని నిర్మించుకున్నారు. వ్యక్తిగతంగా, వృత్తిగతంగా ఎదగడమేగాకుండా దేశానికి సహకరిస్తున్నామనే సంతృప్తిని సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం అమెరికాలో చదువుకుంటు-న్న విద్యార్థులు ఆలోచనలు ఎలా ఉంటాయో నేను అర్థం చేసుకోగలను. కానీ ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. అత్యంత నైపుణ్యం కలిగిన వ్యక్తులే తమ దేశానికి రావాలని కోరుకుంటున్నట్లు- ట్రంప్ వ్యాఖ్యానించారు. దేశ భద్రతను దృష్టిలోపెట్టు-కొనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు- వెల్లడించారు. కొత్త హెచ్-1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనా పైనా తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ నిర్ణయం సెప్టెంబర్ 21 నుంచి అమల్లోకి వస్తుంది.

# ముగిసిన మిథున్ రెడ్డి సిట్ విచారణ

**విజయవాడ,**

మద్యం కుంభకోణం కేసులో వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి రెండో రోజు సిట్ విచారణ ముగిసింది. విజయవాడ సిట్ కార్యాలయంలో అధికారులు ఆయన్ను 4 గంటల పాటు- ప్రశ్నించారు. విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరిచి.. అనంతరం రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించనున్నారు. ఈ కేసులో ఏ4గా మిథున్‌రెడ్డి ఉన్నారు. కుంభకోణంలో ఆయన కీలకంగా వ్యవహరించినట్లు- సిట్ గుర్తించిన విషయం తెలిసిందే. తొలిరోజు శుక్రవారం సైతం మిథున్‌రెడ్డిని 4 గంటలపాటు- విచారించారు. 50కి పైగా ప్రశ్నలు సంధించినట్లు- సమాచారం. ఆయన ఏ ఒక్కదానికీ సరైన సమాధానాలు చెప్పలేదని తెలిసింది. మిథున్‌రెడ్డి కుటు-ంబీకులకు చెందిన పీఎల్ఆర్ ప్రాజెక్ట్స్ ఖాతాల్లోకి మద్యం ముడుపుల సొమ్ము రూ.5కోట్లు జమ కావడంపై ప్రధానంగా ప్రశ్నించినట్లు- సమాచారం.

# అమెరికా వీసాలతో టెక్ కంపెనీలపై భారం

## నాస్కామ్ సర్వీసెస్ కంపెనీ ఆందోళన

**న్యూఢిల్లీ అక్షరకలం ప్రతినిధి**

హెచ్-1బీ వీసా రుసుమును లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా తీసుకున్న నిర్ణయం భారత టెక్ కంపెనీలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ ఆందోళన వ్యక్తంచేసింది. ఈ పరిణామాలతో ఆఫ్‌షోర్ ప్రాజెక్టులకు అంతరాయం కలిగిస్తుందని తెలిపింది. అంతేకాకుండా 24గంటల్లోనే దీనిని అమలు చేస్తున్నట్లు- చెప్పడం కూడా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపార సంస్థలు, నిపుణుల్లో మరింత అనిశ్చితికి కారణమైందని ఆందోళన వ్యక్తం చేసింది. హెచ్-1బీ వీసా రుసుము ఆదేశాలకు సంబంధించిన వివరాలను విశ్లేషిస్తున్నాం. ఇటువంటి ధోరణి అమెరికా ఆవిష్కరణల వ్యవస్థతోపాటు- ఉద్యోగాలపైనా తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఈ వీసాలపై అంతర్జాతీయ, భారత కంపెనీల కోసం అమెరికాలో పనిచేస్తున్న భారతీయులపైనా ప్రభావం చూపుతుందని నాస్కామ్ వెల్లడించింది. అయితే, తాజా ప్రకటన నేపథ్యంలో మార్పులకు సంబంధించి -ల్గ÷కె-ంట్‌లతో ఆయా కంపెనీలు కలిసి పనిచేస్తున్నాయని తెలిపింది. మరోవైపు హెచ్-1బీ వీసా రుసుము సాధారణంగా 2వేల నుంచి 5వేల డాలర్లుగా ఉంటు-ంది. ప్రస్తుతం దీన్ని లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా నిర్ణయం తీసుకుంది. ఈ వీసా కార్యక్రమం కింద భారత్‌కు చెందిన అనేక కంపెనీలు ప్రయోజనం పొందుతున్నాయి. వేలాది మంది నిపుణులను అమెరికాకు పంపిస్తున్నాయి.

# దేశం విడిచి వెళ్లండి

## సిరియన్లకు అమెరికా హెచ్చరిక

**న్యూయార్క్,**

అక్రమ వలసదారులపై కఠినంగా వ్యవహరిస్తున్న అమెరికా.. సిరియన్లకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. సిరియా వలసదారులకు కల్పిస్తున్న తాత్కాలిక రక్షణ హోదాను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది. దీనికింద రక్షణ పొందుతున్న వారంతా 60 రోజుల్లోగా దేశం విడిచి వెళ్లిపోవాలని ఆదేశించింది. లేదంటే అరెస్టులు చేస్తామని హెచ్చరించింది. తాత్కాలిక రక్షణ హోదా కింద వేలాదిమంది సిరియన్లు అమెరికాలో నివసిస్తున్నారు. 2012 నుంచి దాదాపు 6వేలకు పైగా సిరియా వలసదారులు ఈ రక్షణ పొందుతున్నట్లు- అంచనా. ఈ క్రమంలో వారి బహిష్కరణపై అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడ నెలకొన్న పరిస్థితులు వారిని తిరిగి స్వదేశానికి వెళ్లకుండా నిరోధించలేవని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ- అధికార ప్రతినిధి ట్రిసియా మెక్లాఫ్లిన్ స్పష్టం చేశారు. దాదాపు రెండు దశాబ్దాలుగా ఉగ్రవాదం, ఉగ్రకార్యకలాపాలకు సిరియా కేంద్రంగా మారిందని, తమ దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా అక్కడి వారిని తమ దేశంలో ఉండేందుకు అనుమతించడం కుదరదని ట్రిసియా పేర్కొన్నారు. 60 రోజుల గడువులోగా స్వచ్ఛందంగా దేశం వీడాలని, లేదంటే సంబంధిత చట్టాల కింద అరెస్టు, డిపోర్టేషన్ చేస్తామన్నారు.

# ట్రంప్ వీసా పిడుగులతో టెక్ కంపెనీలు అప్రమత్తం

### ఉద్యోగులు అమెరికా వీడి వెళ్లరాదటూ ఎగ్జి÷-యూటివ్ ఆర్డర్లు

### విదేశాల్లో ఉంటు వెంటనే అమెరికా చేరుకోవాలని ఆదేశం

### మైక్రోసాఫ్ట్, మెటా, జెపి మోర్గాన్ వంటి సంస్థల హెచ్చరిక

వాషింగ్టన్, హెచ్-1బీ వీసాదారుల వార్షిక రుసుము లక్ష డాలర్లు విధిస్తూ అధ్యక్షుడు ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసిన నేపథ్యంలో టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. నూతన నిబంధనల నేపథ్యంలో అమెరికా వెలుపల ఉన్న హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు సెప్టెంబరు 21లోపు తిరిగిరావాలని కోరుతూ మైక్రోసాఫ్ట్ తమ ఉద్యోగులకు అడ్వైజరీ జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అంతర్గత ఈమెయిల్ పంపించినట్లు రాయిటర్స్ కథనం వెల్లడించింది. అమెరికాలోనే విధులు నిర్వర్తిస్తున్న ఉద్యోగులు మంచి భవిష్యత్తు కోసం కొంతకాలం పాటు- అక్కడే పనిని కొనసాగించాలని సంస్థ సూచించినట్లు సమాచారం. హెచ్-1బీ వీసాపై ట్రంప్ ప్రకటన నేపథ్యంలో జుకర్‌బర్గ్ నేతృత్వంలోని టెక్ సంస్థ మెటా సైతం తమ ఉద్యోగులకు అడ్వైజరీ జారీ చేసింది. ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై పూర్తి స్పష్టత వచ్చేవరకు కనీసం రెండు వారాల పాటు అమెరికాలోని ఉద్యోగులు ఎక్కడికీ వెళ్లొద్దని సూచించింది. ఇతర దేశాల్లో ఉన్న హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు 24 గంటల్లోపు తిరిగి యూఎస్‌కు వచ్చేలా ఏర్పాట్లు- చేసుకోవాలని కోరింది. అమెజాన్, జేపీ మోర్గాన్ వంటి సంస్థలు కూడా ఇదే విధమైన అడ్వైజరీలు జారీ చేశాయి. ట్రంప్ తీసుకొచ్చిన ఈ నూతన నిబంధన సెప్టెంబరు 21 నుంచి వర్తించనుంది. ఈ నిబంధన అమల్లోకి వచ్చిన తర్వాత నుంచి హెచ్-1బీ వీసాదారులు ఎవరైనా అమెరికాలోకి ప్రవేశించాలన్నా.. లేదా ప్రవేశించే ప్రయత్నాల్లో భాగంగా ఈ వీసాకు దరఖాస్తు చేసుకున్నా లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను అప్రమత్తం చేస్తున్నాయి. ప్రఖ్యాత టెక్ కంపెనీలైన ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వంటి సంస్థలు నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను అమెరికా ప్రాజెక్టులలో ఉంచడానికి చాలాకాలంగా హెచ్-1బీ వీసాలను వినియోగిస్తున్నాయి. ప్రస్తుతం హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులకు లాటరీ విధానం ఉంది. తొలుత లాటరీ దరఖాస్తుకు సాధారణ ఛార్జీలు కట్టాల్సి ఉంటుంది. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. చాలా సందర్భాల్లో కంపెనీలే వీసా ఛార్జీలను భరిస్తాయి. తాజాగా తీసుకున్న నిర్ణయం కంపెనీలకు పెను భారంగా మారనుంది. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది.

# నేడు సూర్యగ్రహణం

### భారత్‌లో కనిపించని ప్రభావం

హైదరాబాద్,

సూర్యగ్రహణాలు ఎల్లప్పుడూ అమావాస్య రోజులలోనే సంభవిస్తాయి, కానీ ఈసారి అది సర్వ పితృ అమావాస్య నాడు సంభవిస్తుంది. జ్యోతిషశాస్త్రం ప్రకారం, సూర్యగ్రహణానికి 12 గంటల ముందు సూతక కాలం ప్రారంభమవుతుంది. ఈ సంవత్సరం రెండవ మరియు చివరి సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 ఆదివారం నాడు సంభవిస్తుంది. ఇది పాక్షిక సూర్యగ్రహణం, గ్రహణానికి కొద్దిసేపటి ముందు సూతక కాలం ప్రారంభమవుతుంది. సూతక కాలంలో ఎటువంటి శుభ కార్యాలు చేయకూడదు. సూతక కాలంలో గర్భిణీ స్త్రీలు, పిల్లలు,వృద్ధులు ముఖ్యంగా జాగ్రత్తగా ఉండాలి. సూర్యగ్రహణాలు గర్భిణీ స్త్రీలను ప్రభావితం చేస్తాయి, ఇది వారి పిల్లలపై ప్రతికూల ప్రభావాలను చూపుతుంది. ఆదివారం సర్వ పితృ అమావాస్య రోజున సూర్యగ్రహణం రాత్రి 10:59 గంటలకు ప్రారంభ మవుతుంది. సూర్యగ్రహణం శిఖరం ఉదయం 01:11 గంటలకు సంభవిస్తుంది. సెప్టెంబర్ 22న ఉదయం 03:23 గంటలకు గ్రహణం ముగుస్తుంది. ఆ రోజు నుండి శరత్ నవరాత్రి కూడా ప్రారంభ మవుతుంది. సూర్యగ్రహణం సూతక కాలం అది ప్రారంభమయ్యే 12 గంటల ముందు ప్రారంభమవుతుంది. దీని ఆధారంగా ఈ సూర్యగ్రహణం సూతక కాలం భారత ప్రామాణిక సమయం ప్రకారం సెప్టెంబర్ 21న ఉదయం 10:59 గంటలకు ప్రారంభం కావాలి. సూర్యగ్రహణం పూర్తి కావడంతో సూతక కాలం ముగుస్తుంది. ఈ సంవత్సరంలో ఇదే చివరి సూర్యగ్రహణం. కానీ, ఇది భారతదేశంలో కనిపించదు. ఫలితంగా దీని సూతక సమయం మన దేశంలో చెల్లదు. కాబట్టి, ఈ సూర్యగ్రహణం ప్రభావం ఇక్కడ ఉండదని అంటున్నారు. అయితే, హిందూ శాస్త్రాల ప్రకారం ఈ గ్రహణాలను అశుభకరంగా భావిస్తారు. ఈ క్రమంలో, ఈ ఏడాదిలో రెండో పాక్షిక సూర్యగ్రహణం సెప్టెంబర్ 21 రాబోతుంది. కాగా, ఈ గ్రహణం ఎఫెక్ట్ భారత్‌లో ఉండదని సమాచారం. అందువల్ల మన దేశంలో సూతక కాలం వర్తించదు. చంద్రుడు సూర్యుడిని పాక్షికంగా కప్పేయడంతో సూర్యకాంతి కొంతమేర తగ్గుతుంది. 2027 ఆగస్టు 2వ తేదీన సంభవించే సూర్యగ్రహణం ఈ దశాబ్దంలోనే అతి పెద్దది అని చెప్పాలి. ఆ తర్వాత 2114వ ఏడాదిలో ఇలాంటి గ్రహణం సంభవించే ఛాన్స్ ఉంది. కాగా, రేపు ఏర్పడే ఈ పాక్షిక సూర్యగ్రహణం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, అట్లాంటిక్ మహాసముద్రం, అంటార్కిటికా, పసిఫిక్ మహాసముద్రం వంటి ప్రాంతాల్లోనే కనిపిస్తుంది. సూర్యుడి నుంచి వెలువడే యూవీ కిరణాలు కళ్లకు హానికరం.. కాబట్టి ఈ గ్రహణాన్ని నేరుగా చూడొద్దని నిపుణులు సూచిస్తున్నారు. గ్రహణ సమయంలో గర్భిణీ స్త్రీలు ఇంట్లోనే ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.. ఈ సమయంలో ఆధ్యాత్మిక చింతన చేయడం మంచిదని జ్యోతిష్య పండితులు తెలియజేస్తున్నారు.

# చాబహార్ పోర్టులో కార్యకలాపాలపై ఆంక్షలు

### గతంలో ఇచ్చిన మినహాయింపులు రద్దు

### అమెరికా తాజా నిర్ణయం

వాషింగ్టన్, అణుకార్యక్రమాలతో ముందుకెళుతున్న ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకు అమెరికా మరో కీలక నిర్ణయం తీసుకుంది. అక్కడి చాబహార్ పోర్టులో కార్యకలాపాలు నిర్వహించేందుకు భారత్ సహా పలు దేశాలకు 2018లో ఇచ్చిన మినహాయింపులను రద్దు చేసేందుకు నిర్ణయించినట్టు- ప్రకటించింది. ఇరాన్ ఫ్రీడమ్ అండ్ కౌంటర్ ప్రొలిఫిరేషన్ యాక్ట్ (ఐఎఫ్‌సీఏ) కింద అప్పట్లో అమెరికా ఈ మినహాయింపులను ఇచ్చింది. దీని ప్రకారం, పోర్టు నిర్మాణం, ఇతర కార్యకలాపాలు నిర్వహించేందుకు భారత్ అనుమతి పొందింది. ఇరాన్‌ను అంతర్జాతీయంగా ఏకాకిని చేయాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు- అమెరికా రక్షణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. మినహాయింపుల రద్దు తరువాత ఇరాన్‌తో లావాదేవీలు జరిపే దేశాలపై ఐఎఫ్‌సీఏ కింద ఆంక్షలు విధిస్తామని హెచ్చరించింది. ఇరాన్ మిలిటరీ కార్యకలాపాలకు నిధులందే అక్రమ మార్గాలన్నిటినీ మూసివేయడమే అమెరికా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొంది. అఫ్ఘానిస్థాన్, సెంట్రల్ ఆసియా దేశాలకు చేరుకునేందుకు పాక్ మీదుగా ఉన్న మార్గానికి ప్రత్యామ్నాయంగా వాణిజ్య సముద్ర మార్గాన్ని భారత్ ఎంచుకున్న విషయం తెలిసిందే. ఇరాన్ మీదుగా అఎ÷-ఘానిస్థాన్, ఇతర సెంట్రల్ ఆసియా దేశాలకు చేరుకునేందుకు చాబహార్ పోర్టును అభివృద్ధి చేస్తోంది

మినహాయింపుల ఉపసంహరణతో భారత్‌కు చిక్కులు తప్పేలా లేవు. చాబహార్ పోర్టును 10 ఏళ్ల పాటు- నిర్వహించేందుకు భారత్ గతేడాది ఇరాన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. విదేశీ పోర్టు నిర్వహణకు సంబంధించి భారత్ కుదుర్చుకున్న తొలి అగ్రిమెంట్ ఇది. ఈ ఒప్పందం ప్రకారం ఇండియన్ పోర్ట్స్ గ్లోబల్ లిమి-టె-డ్ 120 మిలియన్ డాలర్ల మేర పెట్టుబడులకు సిద్ధమైంది. పోర్టు పరిసరాల్లో మౌలికవసతుల ఏర్పాటు-కు మరో 250 మిలియన్ డాలర్ల దీర్ఘకాలిక రుణాలను సేకరించేందుకు ఏర్పాట్లు- చేసుకుంటోంది. అఎ÷-ఘానిస్థాన్‌తో, ఇతర సెంట్రల్ ఆసియా దేశాలకు వాణజ్య మార్గంగా చాబహార్ పోర్టు భారత్‌కు కీలకం. రష్యా, ఐరోపాతో భారత్‌ను అనుసంధానం చేసే మరో వాణిజ్య మార్గం నార్త్-సౌత్ కారిడార్‌ను చేరుకునేందుకు కూడా ఛాబహార్ పోర్టు ప్రధాన ద్వారం. అఫ్ఘానిస్థాన్ గోధుమలు, ఇతర సరుకులు ఇప్పటికే ఛాబహార్ పోర్టు ద్వారా భారత్‌కు చేరుకుంటున్నాయి.

## భారతీయుల నెత్తిన

# ట్రంప్ మరో పిడుగు

### హెచ్-1బీ వీసాల రుసుము భారీగా పెంపు

### ఏటా లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు

### వీసా కావాలన్నా..రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే

### నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు

### ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్



వాషింగ్టన్,

అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సిఉంటుంది. అమెరికాలో హెచ్1బీ వీసాపై పని చేస్తున్న విదేశీ ఉద్యోగుల్లో దాదాపు 71 శాతం మంది భారతీయులే ఉంటారు. చైనీయులు 11.7 శాతం మంది ఉంటారు. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకునే వీలు కల్పిస్తూ 1990లో హెచ్1బీ వీసాను తీసుకొచ్చారు. ఈ వీసాను ఉపయోగించుకుని ఎంతోమంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించారు. హెచ్1బీ వీసాదారులకు లాటరీ విధానం ఉంది. ఈ వీసా కోసం దరఖాస్తు చేసేందుకు ముందుగా సాధారణ ఛార్జీలు చెల్లించాలి. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. ఏడాదికి 85 వేల వీసాలను అమెరికా లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుంది. సాధారణంగా కంపెనీలే ఉద్యోగుల హెచ్1బీ వీసా ఛార్జీలను చెల్లిస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఆ ఫీజును భారీగా పెంచేయడంతో కంపెనీలు పెను భారాన్ని ఎదుర్కోక తప్పదు. అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు నిజంగానే ఇది పిడుగులాంటి వార్త. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రతి హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్లు రుసుం విధించినట్లు- యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరించినట్లు- తెలిపారు. మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలుచుకుంటే ఇటీవల మన దేశంలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రైనింగ్ ఇవ్వండి. మన ఉద్యోగాలను కొల్లగొడుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండని లుట్నిక్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి టెక్నాలజీ రంగం మద్దతు ఇస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వారు చాలా సంతోషిస్తారని తెలిపారు. ట్రంప్ నిర్ణయంపై దిగ్గజ టెక్ కంపెనీలు అయిన యాపిల్, గూగుల్, మెటా ఇంతవరకు స్పందించలేదు. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసా తీసుకొచ్చారు. హెచ్-1 బి వీసాలను మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. దీంతో ఈ వీసాను ఉపయోగించుకొని ఎంతో మంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించి ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు. మరోవైపు గోల్డ్‌కార్డును సైతం ట్రంప్ ప్రకటించారు. దీనికి 10 లక్షల డాలర్లుగా నిర్ణయించారు. దీని ద్వారా అమెరికాకు 100 బిలియన్ డాలర్లు సమకూరే అవకాశం ఉంది. పన్నుల తగ్గింపు, అభివృద్ధి ప్రాజెక్టులకు, రుణాల చెల్లింపులకు గోల్డ్‌కార్డు నిధులు వినియోగించనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ సందర్భంగా అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పనికిరాని వ్యక్తులు అమెరికా రావొద్దని, హెచ్1బి అప్లికేషన్ ఫీజు పెంచే సమయంలో ఘాటు- విమర్శలు చేశారు. ఐటి కంపెనీలు అమెరికన్లనే నియమించుకోవాలని, పనికి రాని వ్యక్తులను అమెరికాలోకి రావడాన్ని ఆపేయాల్సిందేనని హోవర్డ్ స్పష్టం చేశారు. హెచ్1బి వీసాలతో అమెరికా వెళ్లేది ఎక్కువగా భారతీయులే ఉండడంతో హోవర్డ్ వ్యాఖ్యలు వారినే అవమానించే విధంగా ఉన్నాయని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# వీసా ఛార్జీల పెంపు నిర్ణయం

### సమర్థించుకున్న అధ్యక్షుడు ట్రంప్

### నిపుణులనే కోరుకుంటున్నామని వెల్లడి

వాషింగ్టన్,

అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయుల నెత్తిన డొనాల్డ్ ట్రంప్ యంత్రాంగం మరో పిడుగు వేసింది. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును లక్ష డాలర్లకు పెంచిన సంగతి తెలిసిందే. దీనిపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. అత్యంత నైపుణ్యం కలిగిన వ్యక్తులే తమ దేశానికి రావాలని కోరుకుంటున్నట్లు- వ్యాఖ్యానించారు. దేశ భద్రతను దృష్టిలోపెట్టుకొనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ చర్యను టెక్ పరిశ్రమ వ్యతిరేకించబోదని చెప్పారు. హెచ్-1బీ వీసా దరఖాస్తులపై వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై ట్రంప్ సంతకం చేశారు. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించు కునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది. దీంతో కొత్త హెచ్-1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనా పైనా తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ నిర్ణయం సెప్టెంబర్ 21 నుంచి అమల్లోకి వస్తుంది. దీనిని ట్రంప్‌తో సమర్థించారు. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసాను తీసుకొచ్చారు. యూఎస్‌లోని -టె-క్నాలజీ కంపెనీలు విదేశీ నిపుణుల కోసం ఇవి జారీ చేస్తాయి. హెచ్-1బీ వీసాదారుల్లో ఇండియా 71 శాతం వాటా కలిగిఉండగా, చైనా 11.7 శాతం వాటా కలిగిఉంది. వీటిని మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. తాజాగా విధించిన ఫీజుతో తీవ్ర స్థాయిలో ఆర్థికభారం పడనుంది. తక్షణమే దీని ప్రభావం 60వేల మంది భారతీయులపై పడనుంది. దాంతో వార్షిక భారం ఆరు బిలియన్ల డాలర్లు (రూ.53వేల కోట్లు-)గా ఉండనుంది. అది పూర్తిస్థాయిలో చూసుకుంటే ఆ మొత్తం రూ.1.8 లక్షల కోట్లకు చేరనుంది. ఇక వ్యక్తిగతంగా చూసుకుంటే.. ఆ భారం మోయలేనంతగా ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికాలో ఒక మధ్యస్థాయి ఇంజినీర్ సంవత్సరానికి 1,20,000 డాలర్లు సంపాదిస్తే.. అందులో లక్ష డాలర్లు వీసా ఫీజు అంటే.. 80 శాతం జీతం అక్కడే పోతుంది. దీనివల్ల అత్యధిక స్థాయిలో వేతనం పొందేవారు మినహా మిగిలినవారు యూఎస్ వలస వెళ్లడం పెనుభారమే అవుతుంది. ఈ పరిస్థితుల్లో కంపెనీలు విదేశీ ఉద్యోగులను విధుల్లోకి తీసుకొనేందుకు మొగ్గుచూపకపోవచ్చు. ఇక, అమెరికాలో మాస్టర్స్, పీహెచ్‌డీ పూర్తి చేసిన తర్వాత హెచ్-1బీ వీసాలకు మారే కమ్యూనిటీ-లో కూడా భారతీయులదే ఆధిపత్యం. ఇప్పుడు ఈ పిడుగు లాంటి వార్త వారి కెరీర్ అవకాశాలకు భారీగా గండి కొట్టనుంది.

# నేడు పితృ అమావాస్య

### శ్రాద్ధ కర్మలు చేయలేని వారు తర్పణం వదలాలి

తిరుమల,

ప్రతి ఏడాది పితృ పక్షాలు 15 రోజుల పాటు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. పూర్వీకులకు, పితృ దేవతలను స్మరించుకునేందుకు, నివాళి అర్పించేందుకు, శ్రాద్ధకర్మలను నిర్వహించి తర్పణాలు విడిచేందుకు అనువైన సమయంగా భావిస్తారు. ఈ ఏడాది ఈ పితృ పక్షాలు సెప్టెంబర్ 7న ప్రారంభమయ్యాయి. మహాలయ అమావాస్యతో ముగియనున్నాయి. ఆదివారం పితృపక్షం ముగియనుంది. దీనిని మహాలయ అమావాస్యగా కూడా పిలుస్తారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగిశాయి. వెంటనే సెప్టెంబర్ 7వ తేదీ నుంచి పితృపక్షాలు ప్రారంభమయ్యాయి. అంతే కాకుండా ఈ పితృ పక్షాల సమయంలో ముఖ్యమైన 2 ఖగోళ ఘటనలు చోటు- చేసుకోబోతున్నాయి. సుమారు 100 ఏళ్ల తర్వాత ఈ ఘటన జరగనున్నట్లు- చెబుతున్నారు. అదేమిటంటే.. ఈ ఏడాది పితృపక్షాలు గ్రహణంతో ప్రారంభమై.. గ్రహణంతోనే ముగియనున్నాయి. అంటే.. సెప్టెంబర్ 7వ తేదీ చంద్రగ్రహణం 2025తో ప్రారంభమై.. సెప్టెంబర్ 21వ తేదీన సంభవించబోయే సూర్యగ్రహణం 2025 రోజున ముగియనున్నాయి. ఈ పితృ పక్షాల సమయంలో పూర్వీకుల ఆశీస్సుల కోసం అలాగే పితృ దేవతలను సంతృప్తి పరిచేందుకు అనుకూలమైన సమయం. అలాగే.. మహాలయ పక్షంలో ఆచరించే శ్రాద్ధ కర్మలు, దానాలు, పుణ్య కార్యాల వల్ల సంతానం లేని వారికి సంతానం కలిగి, వంశాభివృద్ధి అవుతుంది. పితృ దోషాల వల్ల జీవితంలో ఎదురయ్యే సమస్యలు, అడ్డంకులు, ఆటంకాలు తొలగిపోతాయి. ఈ క్రమంలో పితృ దేవతల ఆశీర్వచనం కోసం పరిహారాలు పాటించాలి.జ్యోతిష్య శాస్త్రం ప్రకారం.. ఈ పితృ దోషాల వల్ల అనేక రకాల సమస్యలు కలిగే అవకాశం ఉంది. ముఖ్యంగా చేపట్టిన పనులలో పదే పదే ఆటంకాలు కలగడం, కీర్తి, గౌరవ ప్రతిష్టలకు భంగం వాటిల్లడం, కుటుంబంలో స్త్రీక్రి చిన్న వయసులోనే వైధవ్యం ప్రాప్తించడం, కుటు-ంబంలో ఎవరో ఒకరికి మానసిక స్థితి సరిగా లేకుండా ఉండటం, అన్నిటికంటే ముఖ్యంగా సంతాన భాగ్యం లేకపోవడం, ఒకవేళ సంతానం కలిగినా ఆ పుట్టిన సంతానం జీవించకపోవడం వంటి సమస్యలు సంభవించే అవకాశం ఉంది. ఈ పితృ పక్షాలు ప్రారంభం సమయంలో ఇంటిని శుభ్రం చేసుకోవాలని శాస్త్రం చెబుతోంది. ఇల్లు పరిశ్రుభంగా ఉంటే ఆ ఇంట్లో పితృదేవతల శక్తి ప్రసారానికి అనువైనదిగా పరిస్థితులు అనుకూలంగా ఉంటాయి. అలా కాకుండా ఇల్లు మురికిగా ఉంటే ప్రతికూల శక్తులు ఉంటాయి. ఎందుకంటే.. ఈ పితృ పక్షాల సమయంలో పితృ దేవతలు, పూర్వీకులు భూమిని సందర్శిస్తారని ప్రగాఢ నమ్మకం. కాబట్టి పితృ దేవతలకు స్వాగతం పలికేందుకు అనుకూలంగా ఉండేలా ఇంట్లో వాతావరణం చేసుకోవాలి. ముఖ్యంగా ఇంట్లో నైరుతి మూలను పితృ స్థానంగా పండితులు చెబుతారు. ఈ నైరుతి దిశలో పితృ దేవతలు కొలువుంటారని విశ్వసిస్తారు. కాబట్టి ఈ నైరుతి మూలన పితృ దేవతల ఆశీస్సుల కోసం, వారిని శాంతింప జేసేందుకు రోజూ సాయంత్రం దీపం వెలిగించడం ద్వారా శు భ ఫలితాలు ఉంటాయని చెబుతారు. అలాగే..

పితృ దేవతలను స్మరించుకుంటూ వారి కోసం ధ్యానం చేస్తే ఆ ఇంట్లో సుఖశాంతులు కలుగుతాయని కూడా బలమైన నమ్మకం.ఒకవేళ జల తర్పణాలు 15 రోజులు వదలడం వీలు కాని వాళ్లు మహాలయ అమావాస్య రోజునైనా తర్పణం తర్పణం వదలాలి. కాకులకు, జంతువులకు ఆహారం పెట్టాలి. పేదవారికి అన్నదానం, వస్త్ర దానం చేయడం, బ్రాహ్మణులకు భోజనం పెట్టి తాంబూలం ఇవ్వడం వంటివి మంచి ఫలితాలను ఇస్తాయి.మహాలయ అమావాస్య రోజున తర్పణాలు వదిలే కార్యక్రమం పూర్తి చేశాక.. దసరా శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాక మాత్రమే తిరిగి శుభకార్యాలు ప్రారంభించాలి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అప్పుల ఊబినుంచి బయటపడేదెలా ?

రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బతిని అప్పులపాలు అయినా..కేంద్రం చోద్యం చూస్తోంది. ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేస్తున్న ప్రాంతీయ పార్టీల నేతలు అభివృద్ధి పేరుతో అప్పులు చేస్తున్నారు. పలు సందర్భాల్లో ఎన్నికల సంఘం,సుప్రీంకోర్టు గట్టిగానే హెచ్చరిస్తోంది. ఉచిత పథకాలతో జీతాలు కూడా చెల్లించడం గగనంగా మారుతోంది. ఈ దుస్థితి పోవాలి. ఇందుకు తెలుగు రాష్ట్రాల్లో అప్పులే నిదర్శనం. ఇలా ఎవరి ఇష్టం వచ్చినట్లుగా వారు అప్పులు చేయడం, అందుకు కేంద్రం అనుమతించడం, ఆ భారం ప్రజలు భరించాల్సి రావడం ఎంతకాలం అన్నది ప్రశ్నించుకోవాలి. రాష్ట్రాలు జీతాలు కూడా సక్రమంగా చెల్లించు కోలేక, ఉద్యోగులు రిటైర్ అయితే బెనిఫిట్స్ చెల్లించలేక నానాయాతన పడుతున్నాయి. అయినా ఉచిత పథకాలు, పెన్షన్లనే అభివృద్ధిగా చూపుతున్నారు. వీటన్నిటికన్నా రాజకీయ నాయకుల జీతభత్యాలే అత్యధికంగా ఉంటున్నాయి. దీనిని కూడా ముందుగా అరికట్టాలి. రాజకీయంగా దుబారాలపై దృష్టి పెట్టాలి. ఇకపోతే కేంద్రం కూడా రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం..వారు పథకాలను సక్రమంగా అమలు చేయలేక పోవడం...అప్పులను బూచిగా చూపి దెబ్బతీయడం వంటి ప్రణాళికలతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మోడీ అధికారంలోకి వచ్చాక కేంద్ర రాష్ట్రాల మధ్య సఖ్యత దెబ్బతినడానికి ఇదే కారణం. రాష్ట్రాల ఆదాయ వనరులను దెబ్బతీయడమే గాకుండా నీతి ఆయోగ్ సిఫార్సుల మేరకు రావాల్సిన మొత్తాలను జిఎస్టీ ద్వారా అందడం లేదు. ప్రధానంగా కేంద్ర పన్నుల్లో రాష్ట్ర వాటా నిధులకు సంబంధించి కూడా అన్యాయమే జరుగుతోంది. మొత్తం పన్నుల్లో 42శాతం నిధులను రాష్ట్రాలకు పంపిణీ చేయాల్సి ఉండగా గడిచిన సంవత్సరాల్లో 37 శాతం




నిధులనే పంపిణీ చేసింది. ఇప్పుడు జిఎస్టీ ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రాల ఇప్పుడు మరింత ఖర్చుల భారం పెరిగే అవకాశం ఉంది. ఏటా 5వేల కోట్ల ఆదాయం కోల్పోతామని ఇప్పటికే డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఆదాయం తగ్గినా ప్రజలకు మేలు జరగాలని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు, ఇకపోతే వివిధ పథకాలతో కాకుండా నేరుగా ఉమ్మడి పథకాలకు కేంద్ర రాష్ట్రాలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. పన్నుల వాటా నిధులను సక్రమంగా విడుదల చేయడానికి కేంద్రం చొరవ తీసుకోవాలి. ఉచిత పథకాల పుణ్యమా అని అనేక రాష్ట్రాల్లో అప్పులపైనే భారం వేయాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. ఇందుకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలే నిదర్శనం. ఇకపోతే ఎముకే లేదన్నట్లుగా అనేక రాష్ట్రాలు కూడా ఇబ్బడి ముబ్బడిగా అప్పులు చేస్తూ పోతున్నాయి. అప్పులు చేస్తూ సంక్షేమం పేరిట ఆర్థికస్థితిని దివాళా తీయి స్తున్నాయి. విభజన హామీలతో పాటు, అనేకపథకాల అమలుకు సంబంధించిన నిధులు కూడా కేంద్రం సక్రమంగా ఇవ్వడం లేదు. వైఎస్ జగన్, కెసిఆర్‌లు దుబారాలు చేసి రాష్ట్రాలను దివాళా తీయించారు. దీంతో రాష్ట్రాల ప్రగతి కుంటు పడుతోంది. అదే సమయంలో అప్పులు తెచ్చుకున్నా ఉదార పథకాలకు పందేరం చేస్తున్నారు. దీంతో రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నాయి. అప్పులు చేసిన డబ్బులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని, ఆర్థికస్థితి బలంగా ఉందని ఉభయ తెలుగురాష్ట్రాల సిఎంలు నిస్సిగ్గుగా ప్రకటిస్తున్నారు. నిజానికి అప్పులతో రాష్ట్రాలు కుదేలవు తున్నాయి. మరోవైపు రాష్ట్రాలకి ఎంతో చేస్తున్నామని కేంద్ర ప్రభుత్వ ప్రచారం చేసుకుంటున్నది. ఏమి చేశారో వివరాలు చెప్పడం లేదు. ఎపిలో కీలకమైన రెవెన్యూ లోటు అంశం ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉండిపోయింది. రాష్ట్ర విభజన జరిగిన తరువాత 2014-15లో ఎపి రాష్ట్ర లోటు రూ.16వేల కోట్లుగా ఉన్నట్లు కాగ్ తేల్చింది. ఈ వివరాలను రాష్ట్ర అధికారులు కేంద్రం దృష్టికి తీసుకు వెళ్లారు. అయితే, వీటిని మోడీ సర్కారు పట్టించు కోలేదు. అలాగే తొలి ఐదేళ్ల కాలానికి సంబంధించి కూడా లోటు వివరాలను ఎప్పటికప్పుడు రాష్ట్ర అధికారులు కేంద్రానికి సమర్పించారు. పోలవరం అంచనాలపై పదేపదే చెబుతూ నిధులు విడుదల చేయాలని కోరారు. విద్యుత్, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేస్తోంది. అమరావతి రాజధాని నిర్మాణ బాధ్యతతమదేనని చెప్పుకున్న కేంద్రం కేవలం రూ.1500 కోట్లు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకొంది. రాష్ట్ర పథకాలకు కేంద్రం అందించే నిధుల్లో కూడా కోతలు పెరుగుతున్నట్లు ఆర్థికశాఖ చెబుతోంది. మోడల్ స్కూల్స్, పోలీస్ మోడర్నైజేషన్ స్కీమ్, మెగా ఫుడ్ ప్రాసెసిరగ్ యూనిట్లు, ఇతర నీటిపారుదల, రహదారుల నిర్మాణంవంటి పథకాలకు నిధులు తగ్గినట్లు ఆర్థికశాఖ చెబుతోంది. రాష్ట్ర విభజన సమయంలో ఏడు వెనుకబడిన జిల్లాలకు ఆర్థికసాయం చేస్తామని చెప్పిన కేంద్రం మూడేళ్లకే చేతులెత్తేసింది. నీతి ఆయోగ్ ఏర్పాటు సందర్భంగా ప్రధాని మోడీ కూడా కేంద్ర రాష్ట్ర సంబంధాలపై కొత్త నిర్వచనం ఇచ్చారు. కానీ మోడీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవడం లేదన్న విమర్శలు వస్తూనే ఉన్నాయి. నిధుల కేటాయింపు మొదలు, అభివృద్ధి పనులు కూడా పరస్పర విశ్వాసంతో కొనసాగించాలి. రాష్ట్రాలు తప్పుదోవ పడుతున్న సందర్భంలో అవసరమైన హెచ్చరికలు కూడా చేయాలి. తాజాగా మారిన రాజకీయాల క్రమంలో ఆయా రాష్ట్రాల ఆర్థిక స్తితిపైనా నీతి ఆయోగ్ ద్వారా హెచ్చరికలు చేయడం మంచిదే. ఇకపోతే సిఎంలుగా ప్రతి ఒక్కరూ ప్రధానితో నిరంతరం సమీక్షిం చుకునే అవకాశాలు ఉండాలి. కనీసం ఒక్కో రాష్ట్రానికి ప్రధాని నెలలో ఒక రోజయినా సమయం కేటాయించి రాష్ట్రాల బాగోగులు, సమస్యలు చర్చించాలి. నీతి ఆయోగ్ సమావేశా లను కూడా కనీసం మూడు నెలలకో మారయినా సమావేశ పరచి చర్చిస్తే మంచిది. ధాన్యం సేకరణ, నదీజలాల కేటాయింపు సమస్యలు, విద్యుత్ సమస్యలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు వంటివి ఏవైనా కేంద్రం కూడా పెద్ద తరహాలో రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. అప్పుడే కేంద్ర రాష్ట్రాల మధ్య బంధం బలోపేతం అవుతుంది. పార్టీలు వేరయినంత మాత్రాన దేశం వేరు కాదన్న విషయం ఆయా రాష్ట్రాల సిఎంలు కూడా గమనించాలి. పాలనాపరమైన విషయాల కోసం కేంద్రంతో నిత్యం సంబంధాలు నెరపాల్సిందే. అప్పుడే దేశ అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఉమ్మడిగా ప్రణాళికలు రూపొందించే అవకాశం ఏర్పడుతుంది.

# నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన శాసన సభ్యులు జయవీర్...





**నాగార్జున సాగర్,సెప్టెంబర్ 20 అక్షర కలం: ప్రతినిధి...**

తిరుమలగిరి సాగర్ మండలంలోని నాయకుని తండాలో రెండు కోట్ల ఎనభై లక్షల వ్యయంతో నూతన సబ్ విద్యుత్ స్టేషన్ నిర్మాణ పనులకు స్థానిక శాసన సభ్యులు కుందూరు జయవీర్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం బి ఆర్ ఎస్ పార్టీ సబ్ స్టేషన్ పనులు చేయకుండా జాప్యం చేసి కాలయాపన తోటి కాలం వెళ్లదీసుకున్నారని గుర్తు చేశారు. విద్యుత్ సమస్య తో ఇబ్బంది పడుతున్న నాయకుని తండా గ్రామస్తులకు ,నేడు గిరిజనుల దశాబ్దాల కల సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దే అని అన్నారు.గిరిజనులకు భూసమస్యలపై పైలెట్ ప్రాజెక్ట్ లో భాగంగా అతి త్వరలో బహిరంగ సభ ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా నూతన పట్టా పాసుపుస్తకాలు అందజేయబోతున్నామని అన్నారు. అదేవిధంగా ఎస్సీ , / ఎస్టి, సబ్ ప్లాన్ నిధులు ద్వారా నాయకుని తండా నుండి సపావత్ తండా, జమ్మన కోట నుండి పైలాన్, గోడుమడక నుండి తునికి నూతల, రంగుండ్ల నుండి లక్ష్మి పురం లింక్ రోడ్లు మంజూరు చేస్తామని తెలియ జేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, నియోజక వర్గ యువజన నాయకులు మేరావత్ మునినాయక్, మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు లాలు నాయక్, నాయకులు బిచ్యాలు, నాగేందర్, కొండలు, వెంపటి శ్రీను, బిక్కు, శౌరి,కొండ, సర్మన్ జబ్బార్, శ్రీను, భీలు, తారాసింగ్, శ్రీరాములు, రమేష్, మోతి, పాండు, రంగసాయి,రాజు, నర్సింహా, విద్యుత్ అధికారులు డిఈ, శ్రీనివాస్ చారి, ఏడి దీప్తి,తిరుపతయ్య, నాగేశ్వర్ రావు, ఏఈ,వెంకట్ రెడ్డి,ఎంపీవో బిక్షం,. ఆర్.ఐ లక్ష్మి నర్సింహా, లైన్ మేన్స్,గ్రామస్తులు,లి తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ స్కూల్ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు



**నల్లగొండ సెప్టెంబర్ 20 (అక్షర కలం) ప్రతినిధి:**

పట్టణంలోని హైదరాబాదులో రోడ్లో ఉన్నటువంటి నారాయణ పాఠశాల వారు ఎన్జీ కళాశాల మైదానంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు . ప్రకృతి పూలతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు బతుకమ్మను పేర్చి పాఠశాల ఉపాధ్యాయులు మరియు స్థానిక మహిళలతో కలిసి పాఠశాలలో ఎంతో అద్భుతంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్ నల్లగొండ ఏజీఎం మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సాంస్కృతిని చాటి చెప్పేలా ప్రతి ఒక్క పండుగను విద్యార్థులకు తెలిసేలా చేస్తూ పాఠశాలలో అన్ని రకాల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని మన సంస్కృతిని మరువద్దని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్ సైదులు, దివ్య ,ఏవో తరుణ్ రెడ్డి, అకాడమిక్ డీన్ విజయ్ కుమార్ రెడ్డి, ఫరీదా ఫర్విన్, వైస్ ప్రిన్సిపల్స్ అఫ్రీన్ కవిత, తదితరులు పాల్గొన్నారు..

# ప్రీ ప్రైమరీ స్కూల్ లో పోస్టులకు దరఖాస్తు.

**అక్షర కలం, కొండమల్లేపల్లి.**

కొండమల్లేపల్లి మండలం లోని ఎంపీపీఎస్ , ఎంపీపీఎస్ దోనియాల గ్రామాల్లో ఈ విద్యా సంవత్సరం లో ప్రీ ప్రైమరీ పాఠశాలల ఏర్పాటు కు ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు మండల విద్యాధికారి శ్రీ ఆర్. నాగేశ్వర్ రావు ఒక ప్రకటన లో తెలిపారు. ఆయా పాఠశాలలో టీచర్, ఆయా పోస్టుల నియామకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రీ ప్రైమరీ టీచర్ కు గాను 18 నుండి 44 సంవత్సరాలు ఉండి ఇంటర్ తో పాటు డి ఈ డి లేదా బి ఈ డి కలిగి ఉన్నట్లయితే రూ. 8వేలు, ఆయా పోస్ట్ కు గాను18 నుండి 44 సంవత్సరాలు ఉండి ఏడో తరగతి పాస్ ఉన్నట్లు అయితే రూ. 6వేలు వేతనాలు పది నెలల పాటు ఇవ్వబడును. ఆయా గ్రామాల వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుంది. తాత్కాలిక పద్ధతిన జరిగే ఈ నియామకాలకు ఈ నెల 22వ తేదీ లోపు మండల విద్యాధికారి (ఎం ఈ ఓ) కార్యాలయం లో అంద చేయవలసిందిగా కోరనైనది.

# పత్రిక విలేకరులకు సన్మానం



**అక్షర కలం,కొండమల్లేపల్లి.**

కొండమల్లేపల్లి, శ్రీ సీతారామ చంద్రమౌళ్వీర దేవాలయ కమిటీ, అలయా పూజారుల పాల సదా శివ శర్మ, పాల గణపతి శర్మ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పత్రిక విలేకరులకుశనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మండల విలేకరుల సంఘం అధ్యక్షుడు మద్ద శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు సమాజంలో పత్రిక విలేకరలు పాత్ర కీలకమని అన్నారు. సమాజంలో జరిగే “ మంచి, చెడులను వెలిక తీయడంతో పత్రికలు పడుతున్నా బాధలు వర్ణతీతమని అన్నారు. ప్రస్తుతం సమాజంలో విలేకరుల అంటే చూలకన భావం ఏర్పడిందని అన్నారు. మండల పత్రిక విలేకరుల సేవలను గుర్తించి సన్మానం చేసిన ఆలయ పూజారి పాలశివయ్య వర్మకు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి నీలా లక్ష్మయ్య, బాస్కరశర్మ, విలేకరులు సయ్యద్ పాష, బూడిద శ్రీనివాస్, బొమ్ము వెంకటరమణ, నంద్యాల వెంకటేశ్వర్లు, బోడ్డుపల్లి ముత్యాలు, చిలువేరు శ్రీధర్, షేక్ మొయినోద్దీన్, పెద్దిశెట్టి మంహేందర్, చేపూరి కార్తీక్, గ్యార 2 యాదగిరి, సతీష్, సైదులు, కొర్ర నాగరాజు, తౌటపల్లి శ్రీను, ఖాదర్, వెంకటయ్య పాల్గోన్నారు.

# నేటినుంచి బతుకమ్మ సంబరాలు

## తెలంగాణ పల్లెల్లో సందడేసందడి

## రేపటి నుంచి దసరా శరన్నవరాత్రులు

**నిజామాబాద్,**

మానవుడి జీవితంతో ముడిపడి ఉన్న ప్రతి వస్తువును ఆరాధనగా చూసి ప్రేమించి పూజించడం మన వారసత్వానికి నిదర్శనం. అందుకే ఆకాశం,నీరు,గాలి, నిప్పు, భూమిలనుపంచభూతాలుగా పూజిస్తున్నాం. మనజీవన విధానం అంతా కూడా ప్రకృతితో మమేకమై ఉంది. ప్రకృతి ఆరాధన అన్నది భారతీయ సంస్కృతితో పెనవేసుకుని ఉంది. పుట్టలను,చెట్లను, పూలను పూజించే గొప్పతనం మనది. దేవీ నవరాత్రులు, బతుకమ్మ పండగలు ఈ కోవలోకే వస్తాయి. ప్రకృతిని పూజించే మహత్తరమైన వేదికలు ఇవి. ఆదివారం నుంచి బతుకమ్మ ఉత్సవాలు, సోమవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ రెండూ కూడా అమ్మవారిని పూజించే పండుగలే. తెలంగాణలో బతుకమ్మకు ఉన్న ప్రత్యేకతే వేరు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. తెలంగాణ లోగిళ్లలో కులాలకు అతీతంగా బతుకమ్మను పెద్ద ఎత్తున ఆడుతారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలు, నవరాతుల దేవీ పూజలతో అంతటా సందడి కనిపించనుంది. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించు కొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. బతుకమ్మగా పిలిచే గౌరమ్మ అయినా, దేవీరూపాలలోని పదుగురు అమ్మలయిన లలితాదేవి, అన్నపూర్ణ, రాజరాజేశ్వరి, పార్వతి, మహాలక్ష్మి, గాయత్రి, సరస్వతి, దుర్గ, మహిషాసురమర్దని, అపరాజితాదేవి అందరూ పరాశక్తికి చెందిన ప్రధాన, ఉపప్రధాన, అంశాత్మక స్వరూపాలేనని మన పురాణాలు చెబుతు న్నాయి. భూమిమీది మట్టి, చెట్టు, నీరు, నిప్పులలోనే కాదు, గ్రామగ్రామాన వెలసిన ఎల్లమ్మ, బాలమ్మ, పోలేరమ్మ, పెద్దమ్మలు.. వంటి అమ్మలంతా ఆమెకు ప్రతీకలు, ప్రతిరూపాలే. ఇంతేనా, సమస్త సృష్టికే ఆమెనే మూలం.మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది.అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. జాతి చరిత్రకు, సంస్కృతికి, సంప్రదాయ వైభవానికి ఈ ఉత్సవాలు ఉపకరిస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. సంఘంలో క్రమశిక్షణకు, వ్యక్తుల ఆధ్యాత్మిక సరళికి ఇవి దోహదం చేస్తున్నాయి. ఈ పరంపర లోకే ఆశ్వయుజ మాసంలో నిర్వహించే శరన్నవరాత్రులు కూడా వస్తాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగిస్తారు. ప్రాణశక్తి, ప్రాణధాత్రి, ప్రాణేశ్వరి అనే ఆదిశక్తి నామాలకు ప్రతిబింబం. బతుకమ్మ అంటే బతుకునివ్వడంతో పాటు, సకల ప్రాణులకూ జీవశక్తిని అందజేసే ప్రకృతి, ఆకృతి- బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సందడి విలసిల్లుతుంది. పూర్ణత్వానికి సంకేతం- తొమ్మిది. నవ విధ భక్తి మార్గాలకు, నవ నిధులకు ప్రతిబింబంగా బతుకమ్మను తొమ్మిది రకాల పుష్పాలతో తొమ్మిది వరసల్లో అమరుస్తారు. ఈ తొమ్మిది రోజుల్లో- మొదటి, రెండో రోజుల్లో బొడ్డెమ్మగా, మూడో రోజు లక్ష్మీదేవిగా, నాలుగో రోజు గౌరమ్మగా ఆరాధిస్తారు. అయిదో రోజు అట్ల బతుకమ్మగా, ఆరో రోజు అలిగిన బతుకమ్మగా, ఏడో రోజు చకినాల బతుకమ్మగా, ఎనిమిదో రోజు దుర్గమ్మగా, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా ఆరాధించడం సంప్రదాయం. తొమ్మిది రోజులూ గౌరీదేవి 'పూలమ్మ'గా పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహిస్తారు. గౌరమ్మను అత్తవారింటికి- అంటే, శివుడి వద్దకు పంపుతూ, సకల సౌభాగ్యాలూ అనుగ్రహించడానికి మళ్లీ తరలిరమ్మని వేడుకుంటారు. ప్రకృతి నుంచి ఆవిష్కృతమైన పూల పుంత బతుకమ్మ. జలాల్లో సమ్మిళితమై, చివరికి ఆ ప్రకృతిలోనే మమేకమవుతుంది. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. నవరాత్రుల్లో చేసే చక్రార్చనకు మరో రూపమే బతుకమ్మ ఆరాధన. ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తుల సమ్మేళన రూపం ఆమె. 'ప్రకృతిని పూజించండి, పరిరక్షించండి. ఆ ప్రకృతే మిమ్మల్ని రక్షిస్తుంది' అనే సామాజిక ఆత్మీయ సందేశాన్ని బతుకమ్మ అందిస్తుంది.

# ఆదిపరాశక్తి రూపమే అమ్మవారు

## దసరా శరన్నవరాత్రుల ప్రత్యేకతే వేరు

**విజయవాడ,**

అణువుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మల రూపంలో సమస్త మానవాళిని పులకింపజేయడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శు భవేళయే దసరా శరన్నవరాత్రులు. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఒక స్త్రీమూర్తి కావడం విశేషం. ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. అమ్మవారిని రోజూ నిష్టగా పుల రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరదాధించడం ఈ పండగ ప్రత్యేకత. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాలలో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి. త్రిమూర్తులను, త్రిమాతలను, ఇంకా మొత్తంగా దేవతల గణాన్నందరినీ సృష్టించింది ఆదిపరాశక్తియే. ఒక్కమాటలో చెప్పాలంటే, ఆమెనే యావత్ సృష్టికి కర్త కర్మ క్రియ. కాబట్టి, సర్వశక్తులకూ కేంద్రస్థానం ఈ మహాశక్తి. సృష్టికర్త, సంరక్షకురాలు, దుష్ట వినాశనకారి సర్వం ఆమెనే అని దేవీ భాగవత పురాణం పేర్కొన్నది. ఏడు సింహాలతో కూడిన రత్నాల సింహాసనంపైన ఆదిశక్తి కూర్చుని ఉండడాన్ని త్రిమూర్తులు చూసినట్లు అందులో ఉందని వేదపండితులు చెప్తారు. ఆదిబీజమే (ఆదిపరాశక్తి) తనంతట తాను పురుషుడుగా, ప్రకృతి (స్త్రీ)గా విభజితమైనట్లు అష్టాదశ పురాణాలలో ప్రధానమైన బ్రహ్మ పురాణం తెలిపింది. దేవీ భాగవతం ప్రకారం శక్తిలోని శకు ఐశ్వర్యమని, క్తికి పరాక్రమమని అర్థం చెప్పారు. సృష్టి ఆరంభంలో ఒక్క దేవి మాత్రమే ఉందని, ఆమెయే ఈ బ్రహ్మాండాలన్నింటినీ సృష్టించిందని బహ్వృచోపనిషత్‌లోనూ కనిపిస్తుంది. ఆమె నుండే త్రిమూర్తులు, సర్వమూ ఉద్భవించినట్టు కూడా అందులో ఉంది. ఎప్పుడైతే భూమిమీద దానవత్వం పెరుగుతుందో అప్పుడు తాను అవతరించి దుష్టశిక్షణ జరుపుతానని జగజ్జనని అన్నట్టు దేవీసప్తశక్తి పేర్కొంటున్నది. జగత్తులన్నింటికీ మూలమైన భగవంతుణ్ని సైతం సృష్టించింది భగవతి అయిన ఈ పరాశక్తియే. ఇంతేకాదు, ప్రతీ అణువణువులోని ప్రాణశక్తికి, ఆత్మయిక జీవుల్లో నిగూఢంగా ఉండే కుండలినీ శక్తులకూ, పరమాత్మలోని యోగ-మహామాయలకు.. అన్నింటికీ ఆదిమూలమూ ఆమెనే అని ఆధ్యాత్మిక వేత్తలు అంటారు. ఆ మహాశక్తి విశ్వరూపంలో మన దర్శనానికి అందింది అత్యల్పం. కాబట్టి, ప్రతి ఒక్కరూ అహాన్ని పక్కన పెట్టి శక్తి ఆరాధనకు సంసిద్ధులు కావాలి.శక్తి ఆరాధనను ఏదో ఒక మతానికో, వర్గానికో పరిమితం చేయనవసరం లేదు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# సూపర్-4కి లంక, బంగ్లాదేశ్

ఆసియాకప్ 2025 సూపర్-4 జట్లపై స్పష్టత వచ్చింది. గురువారం జరిగిన లీగ్ మ్యాచ్ లో ఆఫ్గానిస్తాన్ పై శ్రీలంక 6 వికెట్లతో గెలుపొందింది. దీంతో గ్రూప్-బి నుంచి లంకతోపాటు బంగ్లాదేశ్ సూపర్ -4కి చేరుకుంది. ఇప్పటికే గ్రూప్-ఏ నుంచి ఇండియా, పాకిస్తాన్ లు ఈ దశకు చేరుకున్న సంగతి తెలిసిందే. అబుధాబిలో జరిగిన ఈమ్యాచ్ లో టాస్ గెలిచి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్గాన్.. నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లకు 168 పరుగుల భారీ స్కోరు సాధించింది. వెటరన్ ఆల్ రౌండర్ మహ్మద్ నబీ స్టన్నింగ్ ఫిఫ్టీ (22 బంతుల్లో 60, 3 ఫోర్లు, 6 సిక్సర్లు) సిక్సర్ల వర్షం కురిపించి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో నువాన్ తుషారకు నాలుగు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేజింగ్ కు దిగిన లంక.. 18.4 ఓవర్లలో 4 వికెట్లకు 171 పరుగులు చేసి గెలుపొందింది. ఓపెనర్ కుశాల్ మెండిస్ సూపర్బ్ ఫిఫ్టీ (52 బంతుల్లో 74 నాటౌట్, 10 ఫోర్లు) తో మెరిసి, టాప్ స్కోరర్ గా నిలిచాడు. బౌలర్లలో అజ్మతుల్లా ఒమర్ జాయ్ ఒక వికెట్ తీసి పొదుపుగా బౌలింగ్ చేశాడు. ఈ విజయంతో టోర్నీ నుంచి ఆఫ్గాన్ నిష్క్రమించింది. ఇప్పటికే హాంకాంగ్ కూడా నాకౌట్ అయిన సంగతి తెలిసిందే. దీంతో లంకతోపాటు బంగ్లా కూడా సూపర్-4కి అర్హత సాధించాయి. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆఫ్గాన్ కు



శుభారంభం దక్కలేదు. రహ్మానుల్లా గుర్బాజ్ (14), సాదిఖుల్లా అటల్ (18) త్వరగానే పెవిలియన్ కు చేరారు. మిడిలార్డర్ కూడా విఫలం కావడంతో ఓ దశలో 79 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దవలో రషీద్ ఖాన్ (24) తో కలిసి నబీ ఇన్నింగ్స్ ను చక్కదిద్దాడు. ఆరంభం నుంచి దూకుడుగా ఆడి, జట్టు భారీ స్కోరు చేయడంలో కీలకపాత్ర పోషించాడు. చివర్లో సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. దీంతో 20 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. దీంతో ఆఫ్గాన్ భారీ స్కోరు సాధించగలిగింది. కాస్త పెద్ద టార్గెట్ తోనే బరిలోకి దిగిన లంకకు ఆరంభంలోనే షాక్ తగిలింది. ఫామ్ లో ఉన్న పతుమ్ నిసాంక (6), కమిల్ మిషార (4) త్వరగా ఔటయ్యారు. ఈ దశలో కుశాల్ పెరీరా (28) తో కలిసి కీలక భాగస్వామ్యాన్ని మెండిస్ నెలకొల్పాడు. వీరిద్దరూ ఆఫ్గాన్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొని, మూడో వికెట్ కు 45 పరుగులు జోడించి, ఇన్నింగ్స్ ను కుదుట పర్చారు. ఆ తర్వాత పెరీరా ఔటైనా, మెండిస్ మాత్రం జోరు తగ్గించలేదు. 40 బంతుల్లో అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు.



కమిందు మెండిస్ (26 నాటౌట్) తో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. అబేధ్యమైన ఐదో వికెట్ కు వీరిద్దరూ 52 పరుగులు జోడించడం విశేషం. ఇక ఈ టోర్నీలో ఆడిన మూడు మ్యాచ్ ల్లోనూ గెలిచి, అజేయంగా లంక నిలవడం విశేషం. శనివారం నుంచి సూపర్-4 మ్యాచ్ లు ప్రారంభం అవుతుండగా, తొలి మ్యాచ్ లో బంగ్లాతో లంక తలపడనుంది.



# హ్యాట్రిక్ విక్టరీపై కన్నేసిన టీమిండియా

ఆసియాకప్ లీగ్ దశ శుక్రవారం నుంచి ప్రారంభం కానుంది. గ్రూప్- ఏలో ఇప్పటికే సూపర్-4కి వెళ్లే జట్లపై అవగాహన రావడంతో ఈ మ్యాచ్ అప్రాధాన్యంగా మారిపోయింది. సూపర్-4లో మ్యాచ్ ప్రాక్టీస్ కోసం ఈ మ్యాచ్ ను భారత్ ఉపయోగించుకోనుంది. అలాగే జట్టులోని



రిజర్వ్ ప్లేయర్ల సత్తా ను కూడా పరీక్షించనుంది. ఇక ఈ మ్యాచ్ అబుధాబిలో జరుగనుండగా, కచ్చితంగా బౌలింగ్ లైనప్ నుంచి మార్పులు ఎదురయ్యే అవకాశముంది. పిచ్ పేసర్లకు అనుకూలిస్తుండటంతో స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రాకు విశ్రాంతినిచ్చి, అర్షదీప్ సింగ్ ను ఆడించే అవకాశముంది. ఈ ఫార్మాట్లో 99 వికెట్లు తీసిన అర్షదీప్.. మరో వికెట్ తీస్తే వంద టీ20 వికెట్లు తీసిన భారత బౌలర్ గా రికార్డులకెక్కుతాడు. అతనితోపాటు హర్షిత్ రాణాను కూడా ఆడించే అవకాశముంది. ఈ క్రమంలో వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ లలో ఒకరికి విశ్రాంతినివ్వవచ్చు.ఈ టోర్నీలో రెండు మ్యాచ్ లు ఆడినప్పటికీ, మిడిలార్డర్లోని ముగ్గురు బ్యాటర్లు మాత్రం ఒక్క బంతిని కూడా ఎదుర్కోలేదు. స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, సంజూ శాంసన్ కు అస్సలు బ్యాట్ పట్టే అవకాశం రాలేదు. ఈ క్రమంలో ఈ మ్యాచ్



లో బ్యాటింగ్ ఆర్డర్లో ముందుకు పంపించే అవకాశముంది. ఇక వరుసగా విఫలమవుతున్న శుభమాన్ గిల్ కు విశ్రాంతినిచ్చి, అతని స్థానంలో శాంసన్ ను ఓపెనర్ గా పంపించే అవకాశముంది. ఇదే జరిగితే అదనపు బ్యాటర్ గా రింకూ సింగ్ ని తీసుకునే అవకాశముంది. ఇక బ్యాటింగ్ లో అభిషేక్ శర్మ, తెలుగు స్టార్ తిలక్ వర్మ, సూర్య కుమార్ యాదవ్ సత్తా చాటుతున్నారు. ముఖ్యంగా విధ్వంసమే టార్గెట్ గా బరిలోకి దిగి, ప్రత్యర్థి బౌలర్లను ఊచకోత కోస్తున్నారు. మరోసారి అలాంటి ఫీట్ నే ఒమన్ పై భారత అభిమానులు కోరుకుంటున్నారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇక భారత్, ఒమన్ జట్లు తొలిసారి అంతర్జాతీయంగా ముఖాముఖిగా తలపడనున్నాయి. ఇప్పటికే సూపర్-4కి అర్హత సాధించడంతో ఈ మ్యాచ్ భారత్ కు అంత ముఖ్యమైనది కాదు. అయితే వచ్చే ఏడాది జరిగే టీ20 ప్రపంచకప్ క్వాలిఫయర్స్ లో పాల్గొనడానికి ముందు ఒమన్ ఆడే.. ఫుల్ మెంబర్ జట్టు భారతే కావడం విశేషం. తొలి రెండు మ్యాచ్ ల్లో బ్యాటింగ్ వైఫల్యంతో ఇబ్బంది పడిన ఒమన్.. ఈ మ్యాచ్ లో కాస్త గట్టి పోటీ ఇవ్వాలని భావిస్తోంది. ఆసియాకప్ లో ఒక్క మ్యాచ్ గెలవకపోయినా, ట్రోఫీలో వచ్చే అనుభవం ఎంతో ఉపకరించనుంది. ఏదేమైనా ఈ మ్యాచ్ లో తమ ఉనికిని చాటుకుని, టోర్నీ నుంచి కాస్త సానుకూలంగా వెళ్లాలని ఒమన్ జట్టు భావిస్తోంది.



# తరచూ వార్తల్లో నిలుస్తున్న పాండ్య

టీమ్ఇండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య ఈ మధ్య తరచూ వార్తల్లో నిలుస్తున్నాడు. అయితే అది తన ఆట పట్ల కాదు. కాంట్రవర్సీలో విషయంలో. కెరీర్?లో రాణించి నెంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్న పాండ్య, క్రికెట్?తోనే కాదు, వ్యక్తిగత జీవితంతో కూడా వార్తల్లో ఉంటాడు. ఇటీవల నటాషా స్టాంకోవిక్‌తో విడాకులు తీసుకున్న తర్వాత, అతడి వ్యక్తిగత జీవితంపై కొత్త రూమర్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.డివోర్స్? తర్వాత హాలీవుడ్ సింగర్, మోడల్ జాస్మిన్ వాలియాతో రిలేషన్?షిప్?లో ఉన్నట్లు, ఆమెతో డేటింగ్ చేస్తున్నట్లు ప్రచారం జరిగింది. ఈ రిలేషన్ కూడా బ్రేక్ అయ్యిందన్న వార్తలు ఇటీవల వచ్చాయి. అయితే పాండ్య,



నటాషాకు విడాకులు ఇవ్వకముందే జాస్మిన్?తో రిలేషన్?షిప్?లో ఉన్నాడా? అన్న కొత్త సందేహాలు తాజాగా పుట్టుకొస్తున్నాయి. దీనికి సోషల్ మీడియాలోని ఓ పోస్టే కారణం. మోడల్ జాస్మిన్ వాలియా ఇటీవల సోషల్ మీడియాలో ఓ వీడియో షేర్ చేశారు. అయితే ఓ యూజర్ ఈ పోస్ట్?కు చేసిన కామెంట్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ కామెంట్ ప్రకారం, ఆమె రిలేషన్?షిప్ దాదాపు రెండు సంవత్సరాలపాటు కొనసాగిందట. అలా అయితే 2024 జూలైలో నటాషా- హార్దిక్ విడాకులు ప్రకటించే కంటే ముందే జాస్మిన్‌తో రిలేషన్ మొదలైందన్న అనుమానం బలపడింది. అయితే ఆ కామెంట్‌ను జాస్మిన్ లైక్ చేయడం దీనికి మరింత బలం చేకూర్చినట్లైంది! దీంతో అభిమానులు ఇది ఓ మౌన అంగీకారమని భావిస్తున్నారు. హార్దిక్-జాస్మిన్ రూమర్స్ కొత్తవి కావు. ముందే వీరిద్దరూ తమతమ గ్రీస్ ట్రిప్‌కు సంబంధించిన ఫొటోలు ఒకే సమయంలో షేర్ చేయడంతో అనుమానాలు మొదలయ్యాయి. తర్వాత దుబాయ్‌లో కూడా వీరిద్దరూ కలిసి కనిపించారు. ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్ఇండియా - పాకిస్థాన్ మ్యాచ్, ఆ తర్వాత బీచ్‌లో తీసుకున్న ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అంతేకాదు, హార్దిక్ మ్యాచ్‌లకు జాస్మిన్ ప్రత్యక్షంగా హాజరై స్టాండ్స్‌లో చీర్స్ చేసిన సందర్భాలు ఉన్నాయి. 2025లో ఐపీఎల్?లోనూ ముంబయి ఇండియన్స్? మ్యాచ్?లకు జాస్మిన్ వాలియా హాజరైంది. అప్పుడు కూడా ఈ విషయం చర్చనీయాంశమైంది. కోల్?కతాతో మ్యాచ్?లో ఏకంగా జాస్మిన్ ముంబయి ఇండియన్స్ టీమ్ బస్సులో కనిపించింది. ప్లేయర్ల కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించింది. సాధారణంగా అది కుటుంబ సభ్యులకే కేటాయించిన బస్ అయినా, జాస్మిన్ అందులో ఉండటం డేటింగ్ నిజమే అని అనుకున్నారు. హార్దిక్ పాండ్య- నటాషా స్టాంకోవిక్ 2020లో పెళ్లి చేసుకున్నారు. అదే ఏడాది అగస్త్య అనే కొడుక్కి తల్లిదండ్రులయ్యారు. 2023లో మరోసారి ఉదయపూర్‌లో ఘనంగా పెళ్లి వేడుక నిర్వహించారు. కానీ 2024లో విడాకుల ప్రకటన చేశారు. ఆ సమయానికి వారి మధ్య ఉన్న విభేదాలు కొత్తవేమీ కావని, చాలా కాలం క్రితమే





ప్రారంభమయ్యాయని ఇప్పుడు అభిమానులు చర్చిస్తున్నారు. నటాషా - హార్దిక్ విడాకుల తర్వాత, జాస్మిన్ వాలియా రిలేషన్ అంటూ రూమర్స్ బయటకు వచ్చాయి. ఇప్పుడు మరో మోడల్ నటి మహికా శర్మతో కూడా ఆయన పేరు లింక్ అవుతోంది. దీంతో అభిమానుల్లో కొత్త సందేహం మొదలైంది. నటాషా, జాస్మిన్ సంబంధాల మధ్యే ఆయన కొత్త లవ్ స్టోరీ ప్రారంభమైందా అని ప్రశ్నలు వేస్తున్నారు. అయితే ఈ పుకార్లపై హార్దిక్ ఇప్పటిదాకా ఎటువంటి రియాక్షన్ ఇవ్వలేదు. జాస్మిన్ కూడా ప్రత్యక్షంగా ఏం చెప్పలేదు. కానీ సోషల్ మీడియాలో వచ్చే సంకేతాలు మాత్రం అభిమానుల్లో కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి. ఇలా క్రికెట్?తోపాటు హార్దిక్ వ్యక్తిగత జీవితం కాంట్రవర్సీకి గురవుతున్నాడు. ఇది అతడి ఇమేజ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుందో అనేలా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



# అక్రమ ఇసుక, మట్టి రవాణా నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు.... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## ఇసుక వనరులు, ఇతర గనుల వివరాల సర్వే రిపోర్టులు తయారు చేసి అందించాలి

## డి.ఎస్.ఆర్. కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

అక్రమ ఇసుక, మట్టి రవాణా నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, సంబంధిత అధికారులతో కలిసి డి.ఎస్.ఆర్. కమిటీ సమావేశం నిర్వహించి సమీక్షించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి మండలం వారీగా గ్రామీణ ప్రాంతాల పరిసరాలలో అందుబాటులో ఉన్న ఇసుక వనరులు, ఇతర గనుల వివరాలకు సంబంధించిన సర్వే రిపోర్టులు తయారు చేసి పకడ్బందీగా అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ రవాణా అంశంలో నియంత్రణ సాధించాలని, పత్రికలలో రెగ్యులర్ గా అక్రమ ఇసుక, మట్టి రవాణాపై వార్తలు వస్తున్నాయని, పెద్దగా స్పందన ఉండటం లేదని, దీనిని వెంటనే సవరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇసుక, మట్టి రవాణా కోసం జారీ చేసిన అనుమతులను సమీక్షించుకొని నిబంధనలు అమలు అవుతున్నాయో లేదో రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కూడా అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందుతుందని, మనం జారీ చేసిన అనుమతులు మేరకే ఇసుక రవాణా జరిగేలా పర్యవేక్షణ ఉండాలని అన్నారు.జిల్లాలో అక్రమ ఇసుక, మట్టి రవాణా అరికట్టేందుకు ఆకస్మిక తనిఖీలు పెంచాలని అన్నారు. అక్రమాల నియంత్రణకు పక్కా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మండలం పరిధిలో ఆకస్మిక తనిఖీలు చేసి అధికారులు రిపోర్ట్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు.మైనింగ్, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎక్కడా అక్రమ రవాణా జరగకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో సి.పి.ఓ. ఏ. శ్రీనివాస్, భూగర్భ, గనుల సహాయ సంచాలకులు ఆర్. సాయినాథ్, టి.జి.ఎం.డి.సి. ప్రాజెక్ట్ ఆఫీసర్ శంకర్, గ్రౌండ్ వాటర్, ఇరిగేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి చట్టాన్ని రక్షించాలి. సంక్షేమ పథకాలను పేదలకే వర్తింపజేయాలి

## తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ .




**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి: వై.ఎస్. ఎన్ ఫంక్షన్ హాల్ లో తాళ్లపల్లి కృష్ణ కరపటి రాంబాయమ్మ అధ్యక్షతన వైరా డివిజన్ మహాసభ జరిగింది .సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసే ప్రయత్నంలో భాగంగా కేంద్రంలో 50 లక్షల 60 వేల కోట్ల బడ్జెట్ పెరిగిన కేవలం 69 వేల కోట్లు కేటాయించి ఉపాధి కూలీలకు కూలి గిట్టుబాటు కాకుండా అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు .గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ పనులు తగ్గి ఉపాధి కోసం ఎదురుచూస్తున్న కూలీలకు పని కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం ఉపాధికి నిధులు తగ్గించడం వల్ల ఇతర పనులకు కారు చౌకగా కూలీలు శ్రమదోపిడి గురవుతున్నారని ఆయన విమర్శించారు. గ్రామాలలో ఆదాయాలు లేక వైద్యంకు కుటుంబ అవసరాలకు కుటుంబ పోషణకు ఆర్థిక వనరులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు . కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో 3 లక్షల కోట్లు కేటాయించి ఉపాధికి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరంలో ప్రతి సభ్యుడికి 200 రోజులు పని కల్పించాలని, ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర స్థాయిలో వ్యవసాయ కార్మికుల కోసం సమగ్ర చట్టం తేవాలని కూలీల రక్షణకు ,భద్రతకు, కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు ఇప్పటికే వ్యవసాయ కూలీ ఉపాధి కూలీల్లో ఆహారపదార్థాలు, కుటుంబ అవసరాలకు అందుబాటులో లేక పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని పేద కుటుంబాల పోషణ రక్షణ కోసం ప్రతి కూలి కుటుంబానికి నెలకు పదివేల రూపాయలు ప్రభుత్వం ఇచ్చి రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం ఐక్యంగా పోరాటం నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. సంఘం జిల్లా అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ అధికారంలోకి రావడానికి ముందు స్విస్ బ్యాంకు లో ఉన్న 75 లక్షల కోట్ల నల్లధనాన్ని తెచ్చి పేదల బ్యాంక్ అకౌంట్లో ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తానని వాగ్దానం చేశాడు. భారతదేశంలో కాంగ్రెస్ పాలనలో నిరుద్యోగం పెరిగినందున నన్ను గెలిపిస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని నిరుద్యోగాన్ని లేకుండా చేస్తానని ప్రజలకు వాగ్దానం చేసి నేడు ప్రజలను నిరుద్యోగులను మోసం చేశాడు. జీఎస్టీ పేరుతో ప్రతి నెల రెండు లక్షల కోట్లు వసూలు చేస్తున్నాడని, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ అమ్మకానికి పెట్టాడు, రైతు వ్యతిరేక, మహిళా వ్యతిరేక కార్మిక వ్యతిరేక, ప్రజావ్యతిరేక ,చట్టాలను అమలు చేయాలనే ప్రయత్నంలో ఉన్నాడని,దేశ సంపదను పేదల కష్టార్జితాన్ని ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చిన సంపదను అంబానీ ,అదానికి దోచిపెడుతున్నాడని మెరుగు అన్నారు. సమస్యల పరిష్కారం చేతకాక పేదలు తినే తిండి మీద, కట్టుకునే బట్టల మీద, మనుషుల ఆహార అలవాట్ల మీద ,ఆంక్షలు విధించి దళితులను, గిరిజనులను మహిళలను మత ఉన్మాదం తోటి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు పేదలు ఐక్యంగా పోరాడాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు మహిళలకు ప్రతినెలా 2500 ఇస్తానని హామీ ఇచ్చారు. అమలు చేయాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో కూడా ఉపాధి పనిని విస్తరిస్తామని రోజు కూలి 400 రూపాయలు ఇస్తామని సంవత్సరంలో 150 రోజులకు పెంచుతామని ఇచ్చిన హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .వలసల నివారణ కోసం ఉన్న ఊర్లోనే ఉపాధి కోసం పనులు చేయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి కూడా ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు .సమగ్ర కూలి చట్టం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేరళ తరహాలో చట్టం చేయాలని ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో కూలీరేట్లను నిర్ణయించి అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు .రాష్ట్ర నాయకులు ఎర్ర శ్రీనివాసరావు శ్ మాట్లాడుతూ పేదలకు ఇండ్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు పెన్షన్ ఇవ్వాలని గ్రామాలలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ మాసభలో రైతు సంఘం నాయకులు దుగ్గి కృష్ణ సిఐటియు నాయకులు కుందనపల్లి నరేందర్ గిరిజన సంఘం నాయకులు మాట్లాడారు అనంతరం అధ్యక్ష కార్యదర్శులు తాళ్లపల్లి కృష్ణ కొండపల్లి నాగేశ్వరరావు మరొక 23 మందితో నూతన కమిటీ ఎన్నిక జరిగింది ఈమా సభకు ముందు సంఘం సీనియర్ నాయకులు తుమ్మదు రామ్మూర్తి సంఘం జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు యనమనగండ్ల రవి కేశవాణి ఉపేందర్ ఇటికాల లేని ఈ రామచంద్రయ్య తూము సుధాకర్ చింతపల్లి ప్రసాదు బోలమాల యోహాన్ ఆమంచి అంజయ్య కే రామచంద్రయ్య ఐద్వా నాయకురాలు కొండ బోయిన ఉమావతి తదితరులు

# ఆకాశమే హద్దుగా అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్









**సూర్యాపేట సెప్టెంబర్ 20 (అక్షర కలం ):**

శనివారం సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన గ్రాడ్యుయేషన్ డే 2025 కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు నేటి సాంకేతిక,కృత్రిమ మేధస్సు యుగంలో స్వతంత్రంగా ఆలోచనలతో భవిష్యత్తులో ఏమి అవ్వాలో ఆలోచిస్తూ దాని చేరెందుకు పట్టుదలతో ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. పదో తరగతి నుండి డిగ్రీ వరకు చాలా క్లిష్టమైన పరిస్థితులు విద్యార్థులకు ఉంటాయని ఇక్కడ మనం ఎంత మంచిగా సబ్జెక్టు లు నేర్చుకుంటామో దానిమీదనే జీవితం మొత్తం ఆధారపడి ఉంటుందని అన్నారు. జీవితంలో జరిగే ముఖ్యమైన అంశాలను నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధ పెట్టి ఏ సబ్జెక్టుపై ఆసక్తి ఉంటదో ఆ సబ్జెక్టు పై నైపుణ్యాలు పెంపొందించుకోవడం ద్వారా ఉపాధి కల్పన అవకాశాలు దొరుకుతాయని సూచించారువిద్యార్థినిలు మంచి పోషకాహారం తీసుకోవడం ద్వారా మంచి ఆలోచనలు వస్తాయని తద్వారా మంచి అలవాట్లు అలవర్చుకోవచ్చని హెల్తీ బాడీ -హెల్తీ బ్రెయిన్ కాబట్టి పోషకాహారం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలియజేశారు. పదో తరగతి వరకు బయట ప్రపంచంతో అంతగా సంబంధం ఉండదని పాలిటెక్నిక్ కాలేజీలో చేరిన తర్వాత నైపుణ్యాలను పెంపొందించుకుంటూ సబ్జెక్టులపై ఆసక్తి పెంచుకుంటూ భవిష్యత్తులో ఏమి అయితే పదిమందికి మేలు చేకూర్చగలమో తల్లిదండ్రులు, అధ్యాపకుల సలహాలు తీసుకొని ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యం చేరుకునేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సమాజంలో మనం చేసే పని ద్వారానే గుర్తింపు దక్కుతుందని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. పాలిటెక్నిక్ కాలేజీలో 95% ఉత్తీర్ణత రావటం అలాగే గ్రాడ్యుయేట్ పూర్తి అయినా అందరికి మంచి ఇంజనీరింగ్ కాలేజీలో ద్వితీయ సంవత్సరంలో అడ్మిషన్ రావటం చాలా సంతోషకర విషయం అని ఇలాగే మంచిగా చదువుతూ ఉన్నత స్థానాలకు చేకూరాలని కలెక్టర్ ఆకాక్షించారు.అనంతరం 108 మంది విద్యార్థి నిలకు గ్రాడ్యుయేట్ పట్టా సర్టిపికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమల శాఖ జిఎం సీతారాం ప్రిన్సిపల్ సుజాత హెచ్ ఓ డి లు బివి రావు, రాజేశ్వరరావు, అంజయ్య, అధ్యాపకులు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నకిరేకల్ నియోజకవర్గం : అక్షర కలం , ప్రతినిధి**

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులు తెలుసుకోవాలని రామన్నపేట ఎంఈఓ జ్యోతి అన్నారు. రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, మన సాంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు అందజేయాలని అన్నారు. అనంతరం బతుకమ్మ సంపురాలకు వచ్చిన మహిళలకు లక్కీ డ్రా నిర్వహించి చీరను అందజేశారు. అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులకు స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి ఉపేందర్ జి ఉపాధ్యాయులు గణేష్ , గోపాల్ రెడ్డి , కృష్ణ , స్వర్ణలత , తనుశ్రీ విద్యార్థుల తల్లిదండ్రులు వేముల సైదులు ,రమేష్ , గుండు సైదులు , వెంకన్న , రాజు , భవాని , కావ్య , మాధురి , సరిత , సంతోష , ప్రమీల , నర్మద , లావణ్య , అనూష రమ్య , స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత: మద్దూర్ ఎస్ఐ విజయ్ కుమార్





నారాయణపేట, సెప్టెంబర్ 20, (అక్షర కలం)

మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రోజు కోయిల్ కొండ నుండి మద్దూరు కి అక్రమంగా ఇసుక తరలిస్తుంటే ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మద్దూరు పోలీసులు దాడులు నిర్వహించి మద్దూరు మండల శివారులో ఇసుక టిప్పర్ ను పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించే విచారించగా. దుప్పటి గట్టు గ్రామానికి చెందిన టిప్పర్ %చీశీ.ూ06 ఖజ% 0691 ఓనర్, డ్రైవర్ శ్రీనివాస్ రెడ్డి అక్రమంగా ఇసుక తరలిస్తున్నందున అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# శాస్త్ర స్కూల్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్

**మిర్యాలగూడ సెప్టెంబర్ 20 అక్షర కలం**

మిర్యాలగూడ పట్టణంలోని విద్యానగర్లో శాస్త్ర స్కూల్లో ఘనంగా జరిపిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికే బతుకమ్మ దసరా పండుగ అని అన్నారు.ఇంతటి మహత్తర కార్యక్రమానికి తలపెట్టిన స్కూల్ యాజమాన్యం మైనం చంద్రశేఖర్, కరెస్పాండెంట్ హాసన్ శ్రీధర్ రెడ్డి,ప్రిన్సిపల్ పార్సెల్ సింధు లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట మాజీ కౌన్సిలర్ మొదటి నర్సిరెడ్డి, వేములపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలి కాంత రెడ్డి, సామాజికవేత్త కొండ లక్ష్మణ్ గౌడ్, అల్లం నాగరాజు తదితర కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.





# పలు ప్రైవేట్ స్కూలల్లో బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ సెప్టెంబర్ 20 అక్షర కలం**

మిర్యాలగూడ పట్టణంలోని హౌసింగ్ బోర్డు లో శ్రీ సాయి టెక్నో స్కూల్ మరియు చైతన్య నగర్ లో సెంటజన్స్ హై స్కూల్ మరియు శిష్యా స్కూల్ లలో శనివారం ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) పాల్గొన్నారు. బతుకమ్మకి పూజలు చేసి చిన్నారులతో కలసి నృత్యం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతిని పూజించే గొప్ప తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ అని మన ఇంటి ఆడపడుచులు




అందరూ కలిసి ఆడిపాడే ఈ పండుగను మన సాంప్రదాయాలను పిల్లలకు అర్థం అయ్యే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన స్కూల్స్ యాజమాన్యాలను అభినందించారు. .అలాగే అందరికీ బతుకమ్మ మరియు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసారు.తొమ్మిది రోజులు నిర్వహించే బతుకమ్మ వేడుకలను ప్రతిఒక్కరు వైభవంగా నిర్వహించుకోవాలి అని అన్నారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.





## సోషియో ఫాంటసీ గాలి

సంధ్య ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తున్న సోషియో ఫాంటసీ చిత్రం 'గాలి'. రామ్‌ప్రసాద్ గురజాడ, అంజలి, శ్రీకాంత్ పెరుమండ్ల, చిన్ని, రోజారాణి, బి.వి.సుబ్బారెడ్డి ప్రధాన పాత్రధారులు. టి.రాము దర్శకత్వంలో చందాలక్ష్మీ నారాయణ నిర్మించారు. ఇటీవల హైదరాబాద్‌లో టీజర్‌ను విడుదల చేశారు. కలి పురుషుడికి, అమ్మవారికి మధ్య జరిగే భీకర పోరాటం నేపథ్యంలో ఈ సినిమా నడుస్తుందని, ఆద్యంతం ఉత్కంఠభరితమైన మలుపులతో మెప్పిస్తుందని దర్శకుడు తెలిపారు. డిసెంబర్ 25న చిత్రాన్ని విడుదల చేయబోతున్నామని నిర్మాత పేర్కొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: కార్నె ప్రకాష్, సంగీతం: అనిల్ కుమార్, కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: టి.రాము.







## ఆస్కార్ ఎంట్రీ పొందిన హోమ్‌బౌండ్

జాన్వీకపూర్, ఇషాన్‌కట్టర్, విశాల్ జెత్వా ప్రధాన పాత్రల్లో నటించిన 'హోమ్‌బౌండ్' చిత్రం విడుదలకు ముందే పలు అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ప్రదర్శింపబడి ప్రశంసలు దక్కించుకుంది. తాజాగా ఈ చిత్రం 'ది బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్' విభాగంలో భారత్ తరపున ఆస్కార్ 2026కు అధికారిక ఎంట్రీ సాధించింది. శుక్రవారం కోల్‌కతాలో జరిగిన సమావేశంలో సెలక్షన్ కమిటీ ఛైర్మన్ ఎన్.చంద్ర ఈ వివరాలను వెల్లడించారు. ఆస్కార్ అధికారిక ఎంట్రీ కోసం మొత్తం 24 చిత్రాలు పోటీపడ్డాయని, అవన్నీ గొప్ప కథలేనని ఆయన తెలిపారు. 78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 'హోమ్‌బౌండ్' చిత్రానికి స్టాండింగ్ ఓవేషన్ లభించింది. ఇటీవల టోరంటో అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో రెండో రన్నరప్‌గా ఇంటర్నేషనల్ పీపుల్స్ ఛాయిస్ అవార్డును గెలుచుకుంది. పోలీసు ఉద్యోగం కోసం ఇద్దరు స్నేహితులు ప్రయత్నిస్తుంటారు.



## తమిళ జేజమ్మగా?

కొన్ని వార్తలు వినడానికే ఆశ్చర్యంగా ఉంటాయి. పదహారేండ్ల క్రితం అనుష్క నటించిన బ్లాక్‌బస్టర్ 'అరుంధతి'.. కోలీవుడ్‌లో ఇప్పుడు రీమేక్ కానున్నదట. మరి ఇంతకీ తమిళ జేజమ్మ ఎవరు? అనంటే ఊహించని సమాధానం కోలీవుడ్ మీడియాలో వినిపిస్తున్నది. తమిళ జేజమ్మగా శ్రీలీల నటించనున్నదట. నిర్మాత ఎడిటర్ మోహన్ తనయుడు, ప్రముఖ దర్శకుడు మోహన్‌రాజా ఈ సినిమాకు దర్శకత్వం వహించనున్నారట



## ఎన్టీఆర్‌కి స్వల్పగాయం

అగ్ర నటుడు ఎన్టీఆర్ గాయపడ్డారు. హైదరాబాద్‌లో జరుగుతున్న ఓ యాడ్ షూట్‌లో ఆయన కాలికి స్వల్పంగా గాయమైంది. యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ సమయంలో అనుకోకుండా కిందపడటంతో ఆయనకు గాయమైంది. తక్షణమే వ్యక్తిగత సిబ్బంది ఆయన్ను దగ్గరలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితిని అధ్యయనం చేసిన వైద్యులు రెండువారాలు విశ్రాంతి అవసరమని సూచించారు. ఈ మేరకు ఎన్టీఆర్ టీమ్ ఈ ప్రమాదంపై ఓ ప్రకటన విడుదల చేసింది. 'ఎన్టీఆర్ ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఎన్టీఆర్ ఆరోగ్యంపై వస్తున్న అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మొద్దు.' అనేది ప్రకటనలో సారాంశం. ఎన్టీఆర్ త్వరగా కోలుకోవాలని అభిమానులు సోషల్ మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు.

## కొత్తవాళ్లకు స్ఫూర్తి లిటిల్ హార్ట్స్

'ఈ టీమ్‌లో వారిని నేనెప్పుడూ కలవలేదు. కానీ వారితో ఏదో అనుబంధం ఉందనిపించింది. మౌళి అండ్ టీమ్ మా ఇంటికి వచ్చి మీట్ అయినప్పుడు సక్సెస్‌మీట్‌కు రావాలని అడిగారు. నేను కాదనలేకపోయా. వీళ్లంతా ఔట్‌సైడర్స్. ఏ సపోర్ట్ లేకుండా సక్సెస్ అందుకున్న వీళ్లు మరెంతో మంది కొత్తవాళ్లకు స్ఫూర్తిగా నిలుస్తారు. ఒక్కరి సక్సెస్ ఎంతోమందికి మేలు చేస్తుంది' అన్నారు అగ్ర హీరో విజయ్ దేవరకొండ. గురువారం జరిగిన 'లిటిల్ హార్ట్స్' చిత్రం సక్సెస్ సెలబ్రేషన్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మౌళి తనూజ్, శివానీ నాగరం జంటగా సాయిమార్తాండ్ దర్శకత్వంలో రూపొందిన 'లిటిల్ హార్ట్స్' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ చిత్రాన్ని బన్నీ వాసు, వంశీ నందిపాటి థియేట్రికల్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన విజయ్ దేవరకొండ.. ఈ టీమ్ మరిన్ని సక్సెస్‌ఫుల్ మూవీస్ చేయాలని ఆకాంక్షించారు.



## శర్వానంద్ బైక్ రేసింగ్

శర్వానంద్ కథానాయకుడిగా అభిలాష్ కంకర దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్నది. 'శర్వానంద్ 36' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ పతాకంపై వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఇందులో శర్వానంద్ బైక్ రేసర్‌గా ఛాలెంజింగ్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతున్నది. రేస్‌కు సంబంధించిన కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ సీన్స్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తాయని మేకర్స్ చెబుతున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం శర్వానంద్ పర్సనల్ స్టిల్స్‌ని విడుదల చేశారు. ట్రెండీ స్టైలిష్ మేకోవర్‌లో ఉన్న శర్వానంద్‌ని ఈ స్టిల్స్‌లో చూడొచ్చు. మాళవిక నాయర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బ్రహ్మాజీ, అతుల్ కులకర్ణి కీలక పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: జె.యువరాజ్, సంగీతం: జిబ్రాన్, సమర్పణ: విక్రమ్.



# ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి

హైదరాబాద్ లో కార్పొరేట్ ఆఫీసులో విద్యుత్ శాఖలో పనిచేస్తున్న బిల్లు రీడర్స్ తలపెట్టిన ధర్నా కార్యక్రమం సందర్భంగా శనివారం నాడు చిట్యాల పట్టణంలో సెక్షన్ లో పనిచేస్తున్న బిల్ రీడర్స్ చిట్యాల పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా బిల్లు రీడర్స్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో పనిచేయడం జరుగుతున్నదని, కుటుంబాలను పోషించే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందస్తు అరెస్టులతో మా ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. మా డిమాండ్లను ప్రభుత్వ నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల చంద్రశేఖర్, జడల అనిల్, చిలువేరు బాలకృష్ణ, పాకాల మురళి, వెంకటాచారి, మండల శ్రీకాంత్, చిరబోయిన మధుకర్ పాల్గొన్నారు



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



అక్షరకలం/ భద్రాచలం ప్రతినిధి

చర్ల మండలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయాలని భద్రాచలం డ్యూటీషియల్ జడ్జి శివ నాయక్ గారికి పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్ వినతిపత్రం చర్ల మండలం ఏజెన్సీ ప్రాంతం కావడం కారణంగా ఆదివాసీలు ప్రజలు ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు కట్టుకోనీ చదివించే స్తోమత లేదని చదువులు మధ్యలోనే ఆపుతున్నారని జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ భద్రాచలం జడ్జి శివ నాయక్ కి పి వై ఎల్ ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ముసలి సతీష్ వినతి పత్రం అందజేయడం జరిగింది అనంతరం ముసలి సతీష్ మాట్లాడుతూ చర్ల పీఎంహెచ్ పోస్టెస్టిక్ బాలికల హాస్టల్ లో సీసీ కెమెరాలు సెక్యూరిటీ గార్డ్ గోడకి పెంచింగ్ కూడా లేక విద్యార్థినీలకు రక్షణ లేకుండా పోయిందని చర్ల మండల కేంద్రంలో ఉన్న గిరిజన గర్ల్స్ హై స్కూల్ హాస్టల్ భవనం శిధిల వ్యవస్థలో ఉందని తక్షణమే కొత్త బిల్డింగ్ ఏర్పాటు చేయాలని లింగాపురం పాడు గ్రామంలో విద్యార్థినీలకు విద్యార్థులకు ఉపయోగం లేని హాస్టల్ బిల్డింగు కట్టించి ప్రభుత్వ సొమ్మును ప్రజల సొమ్మును వృధా చేస్తున్నారని తరతరాలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం యువజన సంఘాలు విద్యార్థి సంఘాలు పోరాటాలకు చేసి అనేకమంది విద్యార్థి సంఘాల నాయకులు ప్రాణాలర్పించారని పాలకులు ఎలక్షన్లో వచ్చినప్పుడు డిగ్రీ కాలేజీ కట్టిస్తాం మాకు ఓట్లు వేసి గెలిపించండి అని మాట ఇస్తున్నారు కానీ ఆ మాట నెరవేర్చుకోవడంలో ఎమ్మెల్యేలు మంత్రులు పాలకులు విఫలమయ్యారని ఆయన అన్నారు ఈ సందర్భంగా భద్రాచలం జడ్జి శివ నాయక్ మాట్లాడుతూ కలెక్టర్ తో మాట్లాడతానని చెప్పి హామీ ఇచ్చారు హామీ ఇచ్చిన భద్రాచలం జడ్జి సార్ కి పి వై ఎల్ ప్రగతిశీల యువజన సంఘం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసూ_న్నాం ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఈవో కి వినతి పత్రం అందజేత



అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు భద్రాచలం మండలం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బొక్కా వినేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు గుండే సుహాసిని మాదిగ నాయకుల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది తొలుత గ్రామపంచాయతీ భద్రాచలం ఈఓ కి మెమోరాండం అందించారు చేయూత పింఛన్దారుల పింఛన్ల పెంపుకై ఈవో దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఈవో స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి ఈ సమస్యలు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు అనంతరం మహా ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ భద్రాచలం మండల అధ్యక్షుడు బొక్కా వినేష్ మాదిగ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన చేయూత పింఛన్ పెంపు హామీని నీళ్ల మీద రాతల చేశారని ఆయన ఎద్దేవా చేశారు పింఛన్దారుల పెంపును ఆదమరిచారని ఎన్నికలకు ముందు చేయూత పింఛన్దారుల పెన్షన్ను పెంచుతానన్న పింఛన్ పెంపును అటకెక్కించడం మర్యాద కాదని ఆయన హెచ్చరించారు తెలంగాణ రాష్ట్రంలో చేయూత పించిందారుల జీవన విధానం అరణ్య రోదనగా మారిందని ఆయన ఆవేదన చెందారు పెరిగిన ధరలకు అనుగుణంగా పింఛన్ పెంచుకుంటే పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ గారి దశల వారి ఉద్యమాలతో తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అవటం ఖాయమని ఆయన పేర్కొన్నారు కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేల కూల్చగా తప్పదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ఇప్పటికైనా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ తలపెట్టిన మాస్తరమైన చేయూత పింఛన్దారుల పింఛన్ల పెంపు సత్వరమే పెంచాలని లేదంటే ఎమ్మార్పీఎస్ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఉద్యమానికి భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో మంద నవీన మాదిగ తిప్పనపల్లి సమత మాదిగ సముద్రాల బుజ్జి మాదిగ షేక్ బేగం ఆదిలక్ష్మి , చేయూత పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

## పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్లు సాక్సులు పంపిణీ

### పాల్గొన్న ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ

అక్షర కలం/పాలేరు:

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి సూచన మేరకు తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్నటువంటి విద్యార్థులకు పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బూట్లు సాక్సులు. పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి. తల్లిదండ్రులైన రాఘవరెడ్డి, స్వరాజ్యం, జ్ఞాపకార్థంగా తన సొంత ఖర్చుతో పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఈ యొక్క కార్యక్రమాలు జరుగుతున్నాయని మంత్రి పొంగులేటి కి విద్యార్థులు అంటే మక్కువతో ఉచితంగా నియోజకవర్గంలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ పాఠశాలలు. మరియు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు సైకల పంపిణీ బూట్లు సాక్సులు పంపిణీలు. జరుగుతున్నాయని ఈ ట్రస్టు ద్వారా ముందు రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు జరగనున్నాయని అన్నారు. అనంతరం వారి చేతుల మీదగా గ్రామ కాంగ్రెస్ నాయకులతో విద్యార్థులకు బూట్లు సాక్సులు. పంపిణీ చేశారు. అక్కడ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ అంబేద్కర్ కోఆప్షన్స్ షేక్ సైఫుద్దీన్ యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు చామకూరి శ్రీనివాస్ దొడ్డ గురవయ్య మాజీ కాంగ్రెస్ ఉపసర్పంచ్ రాయిండ్ల వెంకన్న జాల కిరణ్ షేక్ సలీం రావూరి యాకోబ్రావ్ రెడీమెయిన్. షేక్ రషీద్ నజీర్ గోకినపల్లి మహేష్ షేక్ యాకోబ్ పాషా అల్లమల్ల గోపి స్కూల్ హెడ్మాస్టర్ వసంత మరియు పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ పూల జాతర

### గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో భారీ బతుకమ్మ పేర్చిన విద్యార్థులు



చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ ను నల్గొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ పూల జాతరలో విద్యార్థినులు భారీ బతుకమ్మను తయారు చేశారు. విద్యార్థినిలు వివిధ రకాల తెలంగాణ సాంప్రదాయ దుస్తులతో అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో మాత్రమే ప్రకృతిని పూజించే పండుగ బతుకమ్మ పండుగ అని , తెలంగాణ ప్రాంతంలోని లభించే పూలను తీసుకువచ్చి 9 రోజులపాటు ఘనంగా ఆడపడుచులు బతుకమ్మ ఆటను ఆడుతారని అన్నారు ఈ పూల జాతరను సంస్కృతి చోళ రాజు బట్టు నరసింహ కాలం నుండి ఈ సాంప్రదాయం కొనసాగుతుందని, అంతేకాకుండా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులు భవిష్యత్తు తరాలకు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్ , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల సహకారం తోనే కేసుల సత్వర పరిష్కారం -హై కోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ బి విజయ్ సేన్ రెడ్డి.



నల్లగొండ సెప్టెంబర్ 20 (అక్షర కలం):

కేసుల సత్వర పరిష్కారం కావాలంటే న్యాయవాదుల సహకారం వుండాలన్నారు. శనివారం నల్లగొండ జిల్లా కోర్ట్ లో న్యాయవాదులనుద్దేశించి అయన మాట్లాడారు. జస్టిస్ విజయసేన్ రెడ్డి నల్లగొండ జిల్లా న్యాయమూర్తుల కాన్ఫరెన్స్ కు వచ్చిన సందర్భంగా, బార్ అసోసియేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయవాదుల సమావేశంలో అయన ముఖ్య అతిధిగా ప్రసం గించారు. న్యాయవాదులు ఆర్థికంగా ఆలోచించకుండా వృత్తి లో రానించినట్లయితే సమాజంలో మంచి పేరు ప్రాఖ్యతులు సంపాదించవచ్చున్నారు. సేవా దృక్పధం తో పనిచేయాలన్నారు. నల్లగొండ జిల్లా స్ఫూర్తిదా యకమైనదని ఎంతోమంది న్యాయకోవిధులకు నిలయమన్నారు. న్యాయవాదుల సహకారంతోనే నల్లగొండ జిల్లా కేసుల పరిష్కారంలో రాష్ట్రంలో ముందున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం నాగరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కట్టా అనంత రెడ్డి, మంద నగేష్, జీపీ నాంపల్లి నర్సింహా, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు జి జవహర్ లాల్, వెంకట్ రమణా రెడ్డి, వెంకట్ రమణ రావు, రంజిత్ కుమార్, సీనియర్ న్యాయవాదులు మునగాల నారాయణ రావు, గుండె వెంకటేశ్వర్లు, మల్లేపల్లి అది రెడ్డి, సిరిగిరి వెంకట్ రెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్ తదితర న్యాయవాదులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## ప్రత్యేక నిధులు కేటాయించాలి

మంగపేట, సెప్టెంబర్ 20 (అక్షర కలం ) :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రాకపోవడంతో గ్రామ పంచాయతీల నిర్వహణ భారమవుతుందని దసరా పండుగ నిర్వహణ, గ్రామ పంచాయతీ నిర్వహణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ శనివారం ఇన్చార్జి ఎంపీడీవో పి శ్రీనివాస్ కు మండలంలోని పంచాయితీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి గ్రామపంచాయతీలకు నిధులు అందకపోవడం వలన గ్రామ పంచాయతీల నిర్వహణ పెనుబారంగా మారిందని అన్నారు. దసరా పండుగను దృష్టిలో ఉంచుకునైనా పండగ నిర్వహణ కోసం పంచాయతీలకు నిధులు కేటాయించాలని వారు కోరారు. గ్రామాల్లో బతుకమ్మ స్థలాలను శుభ్రం చేయించడం, మట్టి పోయించడం లాంటి పనులను చేయించడానికి కూడా నిధులు లేవని కనుక ప్రత్యేక నిధులు సమకూరే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సురేష్,మురళి, ఎల్లాస్వామి, అజ్మత్, రాంబాబు, రాజ్యలక్ష్మి, స్వప్న, రాజేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



## చండీగఢ్ తరలివెల్లిన సిపిఐ జిల్లా నేతలు

నల్లగొండ, సెప్టెంబర్ 20(అక్షర కలం ):

ఈ నెల సెప్టెంబర్ 21 నుండి 25 వరకు చండీగఢ్ జరగనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 25వ జాతీయ మహాసభలకు నల్లగొండ జిల్లా నుండి ఎంపికైన ప్రతినిధులు సిపిఐ జిల్లా కార్యదర్శి,%మీాజ% నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి, సహాయ కార్యదర్శులు పల్లా దేవేందర్ రెడ్డి, లోడంగి శ్రవణ్ కుమార్ లు రైల్లో హైదరాబాద్ నుండి బయలుదేరారు. ఈసందర్భంగా %మీాజ% నెల్లికంటి సత్యం మాట్లాడుతూ జాతీయ మాసభలకు దేశంలో నుండి ఎంపికైన ప్రతినిధులతో పాటు ప్రపంచం దేశాల నుండి కమ్యూనిస్టు పార్టీకి చెందిన నాయకులు జాతీయ మహాసభ లకు రావడం జరుగుతుందని తెలిపారు. సిపిఐ జాతీయ మాసభలు అత్యంత ప్రతిష్టాత్మకంగా చండీగఢ్ లో జరగబోతున్నాయని దేశంలో పార్టీ బలం బలోపేతం తోపాటు కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా,కార్మిక,రైతంగా వ్యతిరేక విధానాలు పై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ పోరాట కార్యచరణ రూపొందించుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు- గుత్తా సుఖేందర్ రెడ్డి

### తీరొక్క పూలతో ప్రకృతిని దైవంగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగు గుత్తా సుఖేందర్ రెడ్డి

### తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగుు- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

హైదరాబాద్: సెప్టెంబర్ 20 (అక్షర కలం ):



తెలంగాణ రాష్ట్ర అడబిడ్డలందరికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఎంగిలి పూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని ఆయన అన్నారు. ప్రకృతినే దైవంగా పూజించే గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని ఆయన చెప్పారు . ఈ తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను ఆటపాటలతో, ఆనందోత్సాహాల నడ ుమ జరుపుకోవాలని, ప్రజల జీవితాల్లో బతుకమ్మ పండుగ వెలుగులు నింపాలని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు .

## ప్రభుత్వ ప్రాథమిక బాలికల పాఠశాల ఉర్దూ మీడియం మల్బౌలి పాతబస్తీ నల్లగొండ నందు బతుకమ్మ సంబరాలు.....

నల్లగొండ సెప్టెంబర్ 20 (అక్షర కలం):

సాంప్రదాయబద్ధంగా విద్యార్థులు చాలా చక్కగా తయారయ్యి బతుకమ్మ సంబరాలను చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు బతుకమ్మ పాటలు కోలాటం ఆటలతో




అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రధానోపాధ్యాయులు గారు విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో హెచ్ ఎం మహమ్మద్ యూసఫ్ గారు మరియు ఇతర ఉపాధ్యాయులు మహమ్మద్ జుబేర్ గారు పోలే యాలాద్రి గారు శ్రీమతి డి సుశీల గారు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.



అక్షరకలం

# రాష్ట్రవ్యాప్తంగా 300 కోట్లు కేటాయించి నిరుపేద ముస్లిం మైనారిటీలను ఆదుకోవాలి..

**ముస్లిం మైనారిటీల అభివృద్ధికోసం రాష్ట్రంలో రెండు కొత్త పథకాల ప్రారంభం శుభసూచికమే..**

**పారదర్శకంగా సర్వే చేసి రాజకీయాలకతీతంగా లిఅర్హులైన ముస్లిం మైనారిటీలందరికి సంక్షేమ ఫలాలు అందేవిధంగా చూడాలి.**

**లిఆర్.పి.వి. ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి.**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం 2 కొత్త పథకాలు ప్రారంభించడం శు భసూచకమేనని, ఈ పథకం కోసం కేవలం ?30 కోట్ల బడ్జెట్ ను కేటాయించడం బాధాకరమని రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఖమ్మ%శీ% జిల్లా కేంద్రంలోని సంస్థ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో సాదిక్ అలి మాట్లాడారు. ముస్లిం మైనార్టీల ఆర్థిక ఎదుగుదల కోసం రేవంత్ సర్కార్ కేవలం 30 కోట్ల బడ్జెట్ కేటాయించడం సరికాదని, రాష్ట్రవ్యాప్తంగా 300 కోట్లు కేటాయించి వారి అభ్యున్నతికి పాటుపడాలని ఆయన కోరారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పేరుతో ఒంటరి మహిళలు, వితంతువులు, విడాకులు తీసుకున్నవారు, అనాథ మహిళలకు రూ.50,000 ఆర్థిక సాయంను ప్రతి డివిజన్, ప్రతి గడపను సందర్శింప చేయించి సర్వే ద్వారా వారికి అక్కడే 50వేల రూపాయిల చెక్ ను అందించి వారి కుటుంబాలలో రేవంతన్న వెలుగులు నింపాలని కోరారు. భర్తను కోల్పోయి బాధలో వున్న తెలంగాణ ముస్లిం మైనార్టీ ఆడపడుచు, కుటుంబ సభ్యుల సహకరం లేకపోవడం, ప్రభుత్వ కార్యాలకు, మీసేవా కేంద్రాలకు వెళ్లలేని వారు సైతం నూటికి 99% మంది ముస్లిం మైనారిటీ మహిళలున్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని రేవంత్ సర్కార్ ప్రజాపాలనను వాస్తవ రూప పాలనను తీసుకువస్తే ముస్లిం మైనారిటీ ప్రజలలో సర్కారుపై విశ్వాసం రెట్టింపు జరిగే అవకాశం వుందన్నారు. 'రేవంతన్నా కా సహారా' కింద ఫకీర్, దూదేకుల వంటి వెనుకబడిన వర్గాలతో పాటు ముస్లిం మైనారిటీలలో అణగారిన వర్గాలు ఉన్నాయని వాటిని కూడా ఈ జాబితాలో చేర్చాలని, రూ. లక్ష గ్రాంట్తో మోపెడ్స్ అందించే ప్రకటన కూడా హర్షణీయని, అర్హులు నేటి నుంచి %బాజు% 6 వరకు %స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% లో దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలిపిన ప్రభుత్వానికి తాను కృతజ్ఞతలు తెలుపుతున్నానని, అదేవిధంగా 300 కోట్లు కేటాయించి ముస్లిం సమాజానికి ఆసరా కావాలని సాదిక్ అలి విజ్ఞప్తి చేశారు..

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం, ఆర్థిక సహాయం చేయుటకై రెండు ప్రధాన పథకాలను ప్రారంభించింది.

**నల్లగొండ జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి...**

**నల్లగొండ సెప్టెంబర్ 20 (అక్షర కలం ):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం కోసం, ఆర్థిక సహాయం చేయుటకై రెండు ప్రధాన పథకాలను ప్రారంభించినది దీనికై అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ఆన్లైన్ పోర్టల్ %ష్ట్రజూం:%/స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% ద్వార దరఖాస్తులను కోరనైనది.

1. "రేవంత్ అన్నకా సహారా - మిస్కీనో కే లియే":

ఈ పథకం క్రింద ఫఖీర్, దుదేకుల మరియు ఇతర అట్టడుగు ముస్లిం వర్గాల అభ్యున్నతి మరియు సంక్షేమం కోసం, మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్, యూనిట్ ఖర్చు: రూ.1,00,000/- వరకు 100% సబ్సిడీతో మోపెడ్లు / బైక్‌లు / ఈ-బైక్‌లు పంపిణి కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నది. దరఖాస్తుదారులు ఫఖీర్ లేదా దుదేకుల లేదా అట్టడుగు ముస్లిం వర్గానికి చెంది ఉండాలి, రేషన్ కార్డు/ఫుడ్ సెక్యూరిటీ కార్డు కలిగి, వారి వయస్సు 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి. గత 5 సంవత్సరాల్లో %ు+వీఖీజ% నుండి ఆర్థిక సహాయం పొందకుండ ఉండాలి. మరియు ఒక కుటుంబానికి ఒకే లబ్ధిదారుడు / లబ్దిదారురాలు మాత్రమే అర్హులు.

2. "ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన"

ఈ పథకం క్రింద మైనారిటీ మహిళలు అనగా ముస్లిం, సిక్కులు, బౌద్ధులు, జైనులు, మరియు పార్సీలకు చెందిన వితంతువులు , విడాకులు పొందిన మహిళలు, అనాథలు, ఒంటరి మహిళలలు తమ ఆర్థిక ఉన్నతికై చిన్నపాటి వ్యాపారం ఏర్పాటు చేయుట కోసం, మైనారిటీ ఫైనాన్సు కార్పొరేషన్ ద్వార రూ.50,000/- ఒకసారిగా ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తులు కోరనైనది. దరఖాస్తుదారులు రేషన్ కార్డు కలిగి ఉండి, వయస్సు 21 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండాలి, కనీస విద్యార్హత %-% 5వ తరగతి ఉత్తీర్ణత, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణాల్లో రూ.2.00 లక్షలకు మించరాదు మరియు గత 5 సంవత్సరాల్లో ఇతర ఆర్థిక సహాయం పొందకుండ ఉండాలి.ఇట్టి పథకములను ఆన్లైన్ ద్వార దరఖాస్తు చేసుకునే చివరి తేదీ: 06-10-2025, కావున అర్హత కలిగిన మైనారిటీలు ఈ పథకములను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి, టీ. విజయేందర్ రెడ్డి గారు తెలిపినారు.

# సిపిఐ జాతీయ మహాసభలకు ఖమ్మం ప్రతినిధులు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : పంజాబ్ లోని మొహలీలో జరుగుతున్న భారత కమ్యూనిస్టు పార్టీ 25వ మహాసభలకు ఖమ్మం జిల్లా ప్రతినిధి వర్గం శనివారం బయలుదేరి వెళ్లింది. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాగం హేమంతరావు నేతృత్వంలో వీరంతా చండీఘర్ మహాసభలకు ప్రతినిధులుగా వెళ్లారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, ఎస్ కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు ప్రతినిధి బృందంలో ఉన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ మహాసభల్లో వీరు పాల్గొననున్నారు.



# నిర్మాణ రంగ సంక్షేమ బోర్డు రక్షణకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి






**పెండింగ్ క్లెయిమ్స్ ను వెంటనే పరిష్కరించాలి .**

**23న లేబర్ ఆఫీసులో ముందు ధర్నా లు**

**నల్లగొండ సెప్టెంబర్ 20 అక్షర కలం :**

కార్మికులు పోరాడి సాధించుకున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డు రక్షణకై సెప్టెంబర్ 23న లేబర్ కార్యాలయాల ముందు ధర్నాలు చేపట్టాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వంగూరి రాములు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటమరాజు పిలుపునిచ్చారు , శనివారం తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు పదవ జిల్లా మహాసభలు పెద్ద బండ ఎఫ్సీఐ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను అవలంబిస్తూ కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను మార్పు చేసి నాలుగు కోడ్ లు గా విభజించి కార్మికులను కట్టు బానిసలుగా చేస్తుందని ఆరోపించారు. 1996 కేంద్ర నిర్మాణరంగ సంక్షేమ చట్టం ఆధారంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 2009 భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పడిందని దాని ద్వారా 9 రకాల సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని అన్నారు.అడ్డా ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని అడ్డా మీదికి పనికొచ్చిన వారికి పేరు నమోదు చేసుకొని పనిలేని రోజుల్లో సంక్షేమ బోర్డు ద్వారా సగం కూలి చెల్లించే విధంగా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు తొమ్మిది వేల రూపాయల కనీస పెన్షన్ ఇవ్వాలని గత ప్రభుత్వం ప్రకటించిన విధంగా నిర్మాణ కార్మికులకు బైకులు ఇవ్వాలని ఇండ్లు లేని కార్మికులకు ఇంటి నిర్మాణానికి 10 లక్షలు సంక్షేమ బోర్డు ద్వారా ఇవ్వాలని డిమాండ్ చేశారు.నిర్మాణ రంగ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడేది ఒక సిఐటియు మాత్రమేనని అన్నారు.ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకంతో పాటు ఇంటి యజమానుల ద్వారా కూడా లక్షలాది రూపాయలు ఇప్పించి ఆ కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. నిర్మాణరంగ కార్మికులు తమ రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటితంగా పోరాటమే తప్ప మరో మార్గం లేదని అన్నారు. అక్టోబర్ 8,9 తేదీలలో భద్రాచలంలో రాష్ట్ర మహాసభలు నిర్వహించి పోరాట కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. సంక్షేమ బోర్డు స్కీం లన్ని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వద్దని సిఎస్సి సంస్థ హెల్త్ టెస్టులను రద్దు చేయాలని, కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులు గుర్తింపు లేని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన 346 కోట్లు తిరిగి వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 12 సవరించి వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని అక్రమంగా 346 కోట్లు దారి మళ్లించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు పెండింగ్ క్లెయిమ్స్ వెంటనే నిధులు విడుదల చేయాలని, నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. సంక్షేమ బోర్డు అడ్వైజరీ కమిటీని వెంటనే నియమించాలని, 2009 నుండి బోర్డులో రెన్యూవల్ కానీ కార్డులకు యుద్ధ పాతిపదికన రెన్యువల్ చేయించాలని, కార్మిక శాఖలో ఉన్న ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 23న లేబర్ కార్యాలయం ముందు ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు మహాసభ ప్రారంభానికి ముందు సంఘం జెండాను జిల్లా అధ్యక్షులు కంచి కేశవులు ఆవిష్కరించారు ఈ మహాసభలకు జిల్లా అధ్యక్షులు కంచి కేశవులు బైరం దయానంద్ , జ్యోతి అధ్యక్ష వర్గంగా వ్యవహరించగా ఈ మహాసభలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు ఎండి సలీం, సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య,ఏర్పుల యాదయ్య, తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా మండల నాయకులు అవుట రవీందర్ , పోలే సత్యనారాయణ, వరికుప్పల ముత్యాలు, శంకర్ ,సాగర్ల మల్లయ్య, సలివొజు సైదాచారి, నాగరాజు అద్దంకి నరసింహ లింగస్వామి ఎల్లయ్య వెంకట్ రెడ్డి పాక లింగయ్య తదితరులు పాల్గొన్నారు అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

# ఎర్రబోడు ప్రభుత్వ స్కూల్లో బతుకమ్మ సంబరాలు తల్లిదండ్రులతో కలిసి విద్యార్థుల సందడి.

**- ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ కురసం సత్యనారాయణ..**

**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి : తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్రతీక అయిన బతుకమ్మ పండుగను కారేపల్లి మండలం ఎర్రబోడు ప్రభుత్వ స్కూల్లో ఉత్సాహంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించారు . పాఠశాల ఆవరణమంతా పూలతో అలకరించబడగా , పేరెంట్స్ , ఉపాధ్యాయునిలు , విద్యార్థినులు రంగురంగుల దుస్తుల్లో, విద్యార్థులు వారి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయునిలు కలిసి సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను తయారుచేసి వాటి చుట్టూ తిరుగుతూ.. బతుకమ్మ పాటలు పాడారు . పాఠశాల ఆవరణమంతా పండుగ శోభను సంతరించుకుంది . ఈ వేడుకలో తల్లిదండ్రులు పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది . ఇది విద్యార్థులకు తమ సంస్కృతి , సంప్రదాయాలను పెద్దల నుంచి నేర్చుకోవడానికి మంచి అవకాశం కల్పించింది . ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మాట్లాడుతూ ఈ బతుకమ్మ పండుగ కేవలం పూల పండుగ మాత్రమే కాదు , ఇది ప్రకృతిని , జీవితాన్ని పూజించే పండుగ . మన సంస్కృతిని , వారసత్వాన్ని భావితరాలకు అందించడం చాలా అవసరం . విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇలా కలిసి వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు . ఈ వేడుకలు విద్యార్థులలో వారి కుటుంబాలలో సాంస్కృతిక స్ఫూర్తిని , ఐకమత్యాన్ని పెంపొందించాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమం ముగింపులో, సాంప్రదాయ పద్ధతిలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు . ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన వారందరికీ పేరెంట్స్ ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఉపాధ్యాయులు రమాదేవికి, మరియు విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు మాజీ సర్పంచ్ కురసం సత్యనారాయణ ముందుగా దసరా పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.






# బాల బాలికలకు మార్షల్ ఆర్ట్స్ మరియు సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరం..ఐటిడిఎ,, పిఓ, బి.రాహుల్

**అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి**

బాలికలకు చదువుతోపాటు తనకు తాను రక్షించుకోనీ తన తోటి వారికి ఎటువంటి ఆపదలు వచ్చినా ధైర్యంతో మొక్కవోని దీక్షతో ఎదిరించి సమాజంలో సుఖంగా జీవించడానికి మార్షల్ ఆర్ట్స్ మరియు సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణలు నేర్చుకోవడం బాలికలకు భవిష్యత్తులో మరియు కష్టకాలంలో ఎంతోఉపయోగపడతాయనిఐటిడిఏ ప్రాజెక్టుఅధికారిబి.రాహుల్అన్నారు. శనివారంనాడుభద్రాచలంపట్టణంలోని డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పిఓను కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది ఘనంగా స్వాగతం అనంతరం బాలికల ఆత్మరక్షణ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ తీసుకున్న బాల బాలికలకు ప్రశంసా పత్రాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల బాలికల ఆత్మ రక్షణకు మహిళా సాధికారత ఆధ్వర్యంలో కరాటే మరియు మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్ వంటి శిక్షణలు అందించి సమాజంలో వారు కష్టకాలంలో ధైర్యంగా ముందడుగు వేయడానికి ఇటువంటి శిక్షణలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు.పదిహేను రోజుల పాటు శిక్షణ తీసుకున్న బాల బాలికలు ప్రతిరోజు వాటికి సంబంధించిన మెళుకువలు సాధన చేస్తూ ఉండాలని, కష్ట సమయంలో మాత్రమే మీరు నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్ విద్యకు పని కల్పించాలని అన్నారు. నేటి సమాజంలో బాల బాలికలు సుఖంగా జీవించాలంటే ఆత్మరక్షణకు ఇటువంటి విద్యలు నేర్చుకోవడం అత్యవసరమని, ఇది వారికి ధైర్యం ఆత్మవిశ్వాసం మనసులో నిండుకొని ముందడుగు వేయడానికి శక్తిని ఇస్తుందని అన్నారు. ఇటువంటి విద్యలు



విపత్కర పరిస్థితిలో మాత్రమే ఇటువంటి విద్యలకు పని చెప్పాలని, ఎప్పుడు పడితే అప్పుడు ఎవరు మీద పడితే వారి మీద ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించకూడదని బాలికలకు సూచించారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్మిల్టన్ మాట్లాడుతూడిగ్రీకళాశాలలో చదువుతున్న బాలికల కోసం ఆత్మ రక్షణ శిక్షణ మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఆగస్టు ఇరవై తొమ్మిది నుండి సెప్టెంబర్ పదహారు వరకు పదిహేనురోజులపాటు కరాటే మరియు మార్షల్ ఆర్ట్స్లో సెల్ఫ్ డిఫెన్స్ ఎక్స్పర్ట్ షేక్ హర్షద్ ఆధ్వర్యంలో శిక్షణ అందించడం జరిగిందని, బాలికలు ఎంతో శ్రద్ధతో శిక్షణలో పాల్గొని తమరక్షణకు కావలసిన నైపుణ్యాలు నేర్చుకొని మహిళల భద్రతపై అవగాహన పెంచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘు సుమా ప్రోగ్రాం ఆఫీసర్, వైస్ ప్రిన్సిపాల్ హావేల, అకడమీక్ కోఆర్డినేటర్ హిమజ, మహిళా సిబ్బంది కపిల భారతి,సమీరా,శ్రీలత,పర్యవేక్షకురాలు రేవతి, పూర్ణిమ, కల్పన, శరణ్య, పావని, భవాని మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉత్తమ అధ్యాపకుడు డా. వెల్దండి శ్రీధర్ ఘన సన్మానం





**నల్లగొండ సెప్టెంబర్ 10 అక్షర కలం :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తమ అధ్యాపకునిగా అవార్డు పొందిన నాగార్జున ప్రభుత్వ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్ ను శనివారం కళాశాల స్టాఫ్ క్లబ్, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ మాట్లాడుతూ కవిగా, కథా రచయితగా, విమర్శకునిగా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన శ్రీధర్ మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. శ్రీధర్ ను స్ఫూర్తిగా తీసుకొని ఇతర అధ్యాపకులు కూడా ఉత్తమ అధ్యాపకులుగా అవార్డు పొందాలని అన్నారు. విద్యార్థులను ఎంతో ఉన్నతులుగా తీర్చి దిద్దుతున్న శ్రీధర్ లాంటి వారు చేస్తున్న సమాజ సేవ వెలకట్టలేనిదని అన్నారు. గురువు మీద గురుతర బాధ్యత ఉన్నదని దాన్ని నెరవేర్చడం గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా. పి. రవికుమార్, స్టాఫ్ క్లబ్ కార్యదర్శి డా. జి. భాగ్యలక్ష్మి, అధ్యాపకులు డా. వై. వి. ఆర్. ప్రసన్న కుమార్, డా మల్లేశం, కోటయ్య, కందుకూరి దుర్గాప్రసాద్, డా. సైదులు, డా. భూపాల్, డా. మునిస్వామి, ఇతర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# న్యాయ జ్ఞాన విజ్ఞాన అవగాహన సదస్సు విజయవంతం.




**నారాయణపేట, సెప్టెంబర్ 20, (అక్షర కలం)**

నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు శనివారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం లోని కనుకుర్తి , గడిముంకాంపల్లి, ఉడిమల్గిద్ద ,గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సిల్ కె. లక్ష్మీపతి గౌడ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ నాగేశ్వరి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు. వృద్ధుల సంరక్షణ మరియు సంక్షేమానికి సంబంధించిన చట్టాలు, పథకాల గురించి అవగాహన కల్పించడం, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, గిరిజన హక్కులు , బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, వయోవృద్ధుల చట్టం , పిల్లలు మరియు వారసులు తమ తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్లకు ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా సహాయం అందించడం వారి చట్టబద్ధమైన బాధ్యత మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం వారిని ఎదుర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ సెక్రెటరీస్ రాజేష్, అస్మా బేగం , నిరంజన్ కుమార్, ఏ ఎస్ ఐ.బి. అరుణ్ పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్స్, తదితరు లు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ దుర్గామాత ప్రతిష్టాపనకు 20వేల వితరణ.

**నారాయణపేట /మరికల్, సెప్టెంబర్, 20, (అక్షర కలం)**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రానికి చెందిన సూర్యచంద్ర పౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి శనివారం పెద్ద చింత గ్రామంలో వెలిసిన శ్రీ శ్రీ శ్రీ దేవి నవరాత్రులకు రూ,20000 రూపాయలు చందగాను , అదేవిధంగా బతుకమ్మ పోటీలలో పాల్గొనే వారికి ఫౌండేషన్ తరపున బహుమతుల ప్రధానోస్తవము చేయడానికి , ఫౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి ఒప్పుకున్నందుకు కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద చింతకుంట గ్రామం యువకులు, పెద్దలు పాల్గొన్నారు.



# తెలంగాణ సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ






**నల్లగొండ సెప్టెంబర్ 20 అక్షర కలం:**

బతుకమ్మ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని నాగార్జున ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా. సముద్రాల ఉపేందర్ అన్నారు. శనివారం కళాశాల సాంస్కృతిక విభాగం, మహిళా సాధికారికత, ఎన్ ఎస్ ఎస్ విభాగాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పూల పండుగ బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల పండుగ అని అన్నారు. ప్రకృతి పండుగ బతుకమ్మను తెలంగాణ ఆడపడుచులు ఎంతో ఇష్టంగా, గౌరవంగా జరుపుకుంటారని అన్నారు. ఆనందోత్సాహల మధ్య జరుపుకునే ఈ పండుగ విద్యార్థుల జీవితాల్లో మరింత వెలుతురు తీసుకురావాలని అకాంక్షించారు. అంతకు ముందు వైస్ ప్రిన్సిపాల్ డా. రవికుమార్ ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బతుకమ్మ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణి చేశారు. కార్యక్రమంలో తెలుగు విభాగం అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, మహిళా సాధికారికత విభాగం కన్వీనర్ డా. జి. భాగ్యలక్ష్మి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు వెంకట్ రెడ్డి, డా. బొజ్జ అనిల్ కుమార్, శివరాణి, సావిత్రి, కోటయ్య, డా. అదే మల్లేశం, ఎన్ సి సి ఆఫీసర్ సుధాకర్, వైస్ ప్రిన్సిపాల్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. ప్రసన్నకుమార్, అధ్యాపకులు డా. మునిస్వామి, పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుల్లో రాణించాలి ,, - ధన్వాడ ఎస్సై రాజశేఖర్....




**నారాయణపేట/ధన్వాడ, సెప్టెంబర్ 20, (అక్షర కలం)**

విద్యార్థులు చదువులో తమ ప్రతిభను మెరుగుపరచాలని జిల్లా స్థాయిలో రాణించాలని ధన్వాడ ఎస్సై రాజశేఖర్ కోరారు. నారాయణపేట జిల్లాలోని ధన్వాడ గవర్నమెంట్ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు స్వాగత కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఎంతో సంబరంగా నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్ ,ధన్వాడ మండల ఎం ఈ వో గాయత్రి ,ధన్వాడ మండల ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రదీప్ కుమార్, ధన్వాడ మండల సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ కు శాలువలతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన ,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి...



**నారాయణ పేట/మరికల్, సెప్టెంబర్ 20,(అక్షర కలం)**

నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ స్టేజి సమీపంలో శుక్రవారం నాడు అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం డీకొని చిట్యాల గ్రామానికి చెందిన సంతోష్(32) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు మరికల్ ఎస్సై మహేశ్వరి తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# ఆ పాఠశాలల్లో బతుకమ్మ ముందస్తు సంబరాలు.



**నారాయణపేట/మరికల్, సెప్టెంబర్ 20, (అక్షర కలం)**

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలోని పలు ప్రైవేట్ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రతిభ హై స్కూల్ పాఠశాలల్లో విద్యార్థులు పూల బతుకమ్మలను పేర్చి పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేశారు. అదేవిధంగా నోబుల్ టాలెంట్ హై స్కూల్ యందు విద్యార్థులు కోలాటాలతో ఆటపాటలతో అలరించారు. మరియు పీస్ ఏంజిల్స్ హైస్కూల్లో విద్యార్థులు వివిధ పుష్పాలతో బతుకమ్మను తీర్చారు సాంప్రదాయ వస్త్రాలు ధరించి బతకమ్మల చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డి, నోబుల్ టాలెంట్ హై స్కూల్ కరస్పాండెంట్, అనిల్ కుమార్, పీస్ ఏంజిల్స్ హై స్కూల్ కరెస్పాండెంట్స్, మల్లేష్, తిరుపతయ్య, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దు




**నాంపల్లి: సెప్టెంబర్ 20 అక్షర కలం :**

విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావద్దని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గంధం మోహన్ రావు పేర్కొన్నారు. శనివారం కళాశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టూడెంట్ కౌన్సిలింగ్ గదిని రిబ్బన్ కట్ చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు చదువు, పరీక్షల పట్ల ఎటువంటి ఒత్తిడికి గురి కావద్దని... ప్రశాంత వాతావరణంలో చదువులు కొనసాగించాలని ఆయన సూచించారు... విద్యార్థులు తమకు ఏమైనా సమస్యలు ఉత్పన్నం అయితే స్టూడెంట్ కౌన్సిలర్ల దృష్టికి తీసుకురావాలని, లేదా విద్యార్థుల కోసం ఇంటర్మీడియట్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టెలీమానస్ 14416 ను సంప్రదించవచ్చన్నారు. చదువు పట్ల భయాందోళనకు గురయ్యే విద్యార్థులు కౌన్సిలర్లను సంప్రదించాలన్నారు. విద్యార్థులు ప్రతి రోజు కళాశాలకు హాజరై తమ భవిష్యత్తు కోసం కృషి చేయాలన్నారు... ఈ కార్యక్రమంలో స్టూడెంట్ కౌన్సిలర్లు రజనీకాంత్, సృజన్ కుమార్, అధ్యాపకులు వెంకన్న, శ్రీనివాస్, ముత్యాలు, శిరీష, సైదయ్య, బ్రహ్మాచారి , మహేశ్వర్ రెడ్డి , లోకేష్, మధుసూదన్, రజియా బేగం, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్..



**అక్షర కలం/ సత్తుపల్లి:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల లో నేటి నుండి దసరా సెలవులు నేపథ్యంలో శనివారం బిల్లిపాడు గ్రామం లో ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించిన బతకమ్మ వేడుకల్లో పాల్గొని పాఠశాల చిన్నారులతో కలిసి బతకమ్మ ఆట ఆడుతూ డాన్స్ చేసిన డాక్టర్ మట్టా దయానంద్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలకు, ముఖ్యం గా మహిళ మణులకు ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మట్టా దయానంద్ సత్తుపల్లి నియోజకవర్గం ప్రభుత్వ అధికారుల అందరికి ఈ సందర్భంగా ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు ఈ కార్యక్రమం లో బిల్లిపాడు కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కిషోర్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు,బిల్లిపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

# నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ వృత్తి కీలకం

**చిట్యాల : అక్షర కలం, ప్రతినిధి**

ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని నవ సమాజ నిర్మాణంలో కీలక పాత్ర ఉపాధ్యాయ వృత్తి పోషిస్తుందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కూకుడాల గోవర్ధన్ అన్నారు. శనివారం చిట్యాల మండలం ఆరెగూడెం పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి పనిచేసి శనివారం ఉద్యోగ విరమణ చేసిన సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సుధాకర్ రెడ్డి ఉపాధ్యాయుడిగా అంకితభావంతో పనిచేసి పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి పాటుపడి గుణాత్మకమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందించేందుకు విశేష కృషిచేసి ఆదర్శ ఉపాధ్యాయుడిగా నిలిచాడని కొనియాడారు. ఆయన సేవలు యావత్ విద్యార్థి లోకానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కోమటిరెడ్డి రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఎన్ రజిత, జి ఉజ్వల, పారిజాత, ఏ మహేశ్వరి, బి మహేశ్వరి విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు..

## రాష్ట్ర,జిల్లా సరిహద్దుల్లో 15 చెక్ పోస్టుల ఏర్పాటు... నిరంతర పర్యవేక్షణ

## ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్..



ఆంధ్రప్రదేశ్ నుండి ఇసుక అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నిబంధనలు విరుద్ధంగా జరిగే ఇసుక రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా పోలీస్, మైనింగ్, తదితర శాఖల సమన్వయంతో నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని అధికారులకు ఆదేశించారు. చెక్ పోస్టులలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఆంధ్ర నుంచి ఇసుక రవాణా చేసిన వాహనాలపై కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాపై స్థానిక పోలీసుల పెట్రోలింగ్ తో పాటు స్పెషల్ బ్రాంచ్ అధికారుల నిరంతరం నిఘాతో పూర్తిస్థాయిలో సమాచారం సేకరించాలని సూచించారు. జిల్లా, రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 15 చెక్ పోస్టులలో సిబ్బంది 3 షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పోలీస్ కమిషనర్ వివరించారు.

# రాజ్ భవన్లో గవర్నర్ ని కలిసిన టీఎజేఏ-ఎన్ యు జే (ఐ) ప్రతినిదులు



**అక్షర కలం/ హైదరాబాద్:**

రాజ్ భవన్లో శనివారం తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీజేఎ), నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా(ఎన్యూజే (ఐ) ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ను వారు శాలువాతో సత్కరించారు. జర్నలిస్టుల సమస్యలపై గవర్నర్తో కాసేపు చర్చించారు. గవర్నర్ సానుకూలంగా స్పందించారు. గనర్నర్ ను కలిసిన వారిలో ప్రెస్ కౌన్సిల్ అఫ్ ఇండియా మాజీ సభ్యులు, ఎన్ యు జే (ఐ )మాజీ చైర్మెన్, టీ జే ఎ, జాప్ అడ్వయిజరి కమిటీ చైర్మెన్ ఉప్పల లక్ష్మణ్, ఎన్ యుజే(ఐ)ఉపాధ్యక్షులు, టీ జే ఎ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉక్కల్ కార్ రాజేందర్ నాథ్, టిజేఎ అధ్యక్షులు కదిరి వెంకట రమణ రావు, ప్రధానకార్యదర్శి ఎం.ఆర్ గౌరీ వున్నారు.

# ప్రభుత్వం స్పందించాలి, సమ్మెను విరమింప చేయాలి... భూక్యా వీరభద్రం

**అక్షర కలం/ వైరా:**



రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు హాస్టళ్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు, దినసరి కార్మికులు గత పది రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మరియు గిరిజన సంక్షేమ శాఖ ఇప్పటికీ స్పందించకపోవడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ వెంటనే చర్చలు జరిపి కార్మికుల డిమాండ్లను పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టం అమలు చేయకపోగా, ఇప్పటికే ఇస్తున్న వేతనాలను తగ్గించి శ్రమదోపిడీకి పాల్పడటం అమానవీయమని విమర్శించారు. కాంట్రాక్ట్ కార్మికులు, దినసరి కార్మికులుగా పనిచేస్తున్న వారందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు, సమ్మె చేస్తున్న కార్మికులకు తెలంగాణ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ప్రభుత్వం సమ్మె పట్ల తక్షణమే స్పందించకపోతే వైరా నియోజకవర్గంలోని కారేపల్లి, ఏన్కూరు, కొణిజర్ల, కామేపల్లి మండలాలతో పాటు మొత్తం జిల్లావ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలలో, గిరిజన హాస్టల్ వద్ద జరుగుతున్న సమ్మె శిబిరాలను సందర్శించి కార్మికులను సమీకరించి ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని భూక్యా వీరభద్రం ప్రభుత్వాన్ని హెచ్చరించారు.అధికార పార్టీకి చెందిన గిరిజన ఎమ్మెల్యేలు కూడా వెంటనే జోక్యం చేసుకొని సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన కోరారు.

# విజ్ డమ్ హైస్కూల్ లో ఘనంగా బతుకమ్మ వేడుకలు.

అక్షర కలం ( సెప్టెంబర్ 20, నర్సంపేట)

దసరా సెలవులను పురస్కరించుకొని శనివారం విజ్ డమ్ హైస్కూల్ లో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.బాలికలు అందంగా అలంకరించుకొని, బతుకమ్మలతో పాఠశాలకు వచ్చి తమ తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులచే ఆడిపాడడం మధురానుభూతిని కలిగించిందని తెలిపారు.తెలంగాణ సంస్కృతికి ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలు మన జీవన విధానంలో ఒక భాగమని, పూలను దేవతలుగా కొలిచే సంస్కృతి మన భారతీయులదని, మన సంస్కృతీ, సంప్రదాయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని, భారతీయ సంస్కృతిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలని పాఠశాల డైరెక్టర్ జావేద్ తెలిపారు. బతుకమ్మ పండుగ అనేది మహిళలకు అత్యంత గౌరవ చిహ్నమని, మనమందరం కలిసిమెలిసి సఖ్యతగా ఉండి తెలంగాణ అభివృద్ధికై పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జావేద్, కరస్పాండెంట్ జహంగీర్, అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీం సుల్తానా, అకాడమిక్ ఇన్చార్జి హారిక తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్లు తప్పనిసరిగా వారి పరిధిలోని అంగన్వాడీలు,ప్రాథమిక పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించాలి





## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్లగొండ సెప్టెంబర్ 20 అక్షర కలం:**

శనివారం ఆమె నల్గొండ జిల్లా, వేములపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పి హెచ్ సి డాక్టర్లు ఆర్ బి ఎస్ కే బృందాలతో కలిసి అంగన్వాడీలు, పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య పరీక్షలకు వెళ్లిన సందర్భంగా మెరుగైన చికిత్స కోసం విద్యార్థులను పై ఆసుపత్రులకు రెఫరల్ చేయవలసి వస్తే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులకు పంపించాలని చెప్పారు. విద్యార్థుల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలన్నింటిని రిజిస్టర్ లో నిర్వహించాలని తెలిపారు.ఆర్ బి ఎస్ కే బృందాలు విద్యార్థులకు నిర్వహించే ఆరోగ్య పరీక్షలలో భాగంగా ప్రభుత్వం ద్వారా జారీ చేసిన ప్రొఫార్మాలు, నివేదికలలో అన్ని విషయాలు పొందుపరచాలని అన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలని,వైరల్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చిన వారిని నిరంతరం పరీక్షిస్తూ వారికి నయమయ్యే విధంగా చికిత్స అందించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వేములపల్లి కేజీబీవీని ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. కాగా ఆదివారం నుండి పాఠశాలలకు దసరా సెలవులు ఇచ్చినందున విద్యార్థులను తీసుకువెళ్లేందుకు వారి తల్లిదండ్రులు పాఠశాలకు రాగా, జిల్లా కలెక్టర్ విద్యార్థినిల తల్లిదండ్రులతో మాట్లాడారు. భోజనం, చదువు ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు .మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని ఎస్ ఓ కు సూచించారు. డాక్టర్ సుచరిత, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్, తదితరులు ఉన్నారు.



# ఆర్మూర్ పసుపు భౌగోళిక గుర్తింపుకు దరఖాస్తు







**హైదరాబాద్,సెప్టెంబర్, 20 అక్షర కలం:**

ప్రఖ్యాత ఆర్మూర్ పసుపు కోసం ఒక ముఖ్యమైన మైలురాయి చేరుకుంది. ఆర్మూర్ పసుపు దరఖాస్తు విజయవంతంగా జిఐ రిజిస్ట్రీ చెన్నైకి దరఖాస్తు నంబర్ 1624తో సమర్పించబడింది. సాంకేతికంగా సెప్టెంబర్ 19, 2025న చెన్నైలోని జిఐ రిజిస్ట్రీ ఆమోదించింది. ఆర్మూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, మంథని, ప్రైమరీ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్, ఆర్మూరు పేరిట దాఖలు చేశారు. తెలంగాణ హార్టికల్చరల్ విశ్వవిద్యాలయంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న డాక్టర్ పిడిగాం సైదయ్య నాబార్డ్ మద్దతుతో ఈ భౌగోళిక గుర్తింపు ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకుడిగా ఉన్నారు, ఆర్మూర్ పసుపు ఆవిర్భావ మూలం, రకాల లక్షణాలు, జీవరసాయన ప్రొఫైలింగ్, రైతుల పద్ధతులు, డిఎన్ఎ ట్యాగింగ్, నిజామాబాద్ జిల్లాలో పండించిన ఆర్మూర్ పసుపు రకం ప్రత్యేక పాత్ర, భౌగోళిక లింకుల గురించి కీలక సమాచారాన్ని సేకరించారు. లి %+×% మ్యాన్ ఆఫ్ ఇండియాగా పిలువబడే ఉత్తరప్రదేశ్లోని వారణాసిలో ఉన్న హ్యూమన్ వెల్ఫేర్ అసోసియేషన్, జనరల్ సెక్రటరీ, పద్మశ్రీ డాక్టర్ రజనీకాంత్, రైతుల తరపున %+×% టెక్నికల్ ఫెసిలిటేటర్గా వ్యవహరించి %+×% దరఖాస్తును దాఖలు చేశారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజి రెడ్డి మాట్లాడుతూ, 'భౌగోళిక సూచిక (%+×%) రిజిస్ట్రేషన్ రైతులకు, ముఖ్యంగా ఆర్మూర్ పసుపును పండించే వారికి గేమ్-ఛేంజర్ కానుందని, ప్రీమియం ధర, మార్కెట్ , ఎగుమతి సామర్థ్యం వంటి ఆర్థిక %డ% మార్కెట్ ప్రయోజనాలు ' %+×% ట్యాగ్ తో ముడిపడి ఉన్నాయని అన్నారు. '%+×%-ట్యాగ్ చేయబడిన ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాల వల్ల ఇత్తులు అధిక ధరలు పొందుతారని తెలిపారు. హార్టికల్చరల్ విశ్వవిద్యాలయం తెలంగాణ ఉద్యానవన వారసత్వాన్ని రక్షించడానికి కృషి చేస్తోంది. మరో 15 పంటలు క్షేత్ర పరిశోధనలు , రైతులతో చర్చించిన తర్వాత దరఖాస్తు చేస్తామని డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు. %+×% ట్యాగ్లు అంతర్జాతీయ గుర్తింపును పెంచుతాయని, ఎగుమతి అవకాశాలు పెరుగుతాయని, నిజమైన ఉత్పత్తిదారులకు మాత్రమే ప్రయోజనం. అందుకే ఈ ప్రాజెక్టుకు ఆర్థికంగా మద్దతు ఇచ్చామని నాబార్డ్ చీఫ్ జనరల్ మేనేజర్ కే. ఉదయ భాస్కర్ అన్నారు. %చీూదీూ=ఐ%-జిల్లా అభివృద్ధి మేనేజర్ %ూ%. ప్రవీణ్ కుమార్ బృందంతో ఉన్నారు. %+×% రక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న 7వ పసుపు రకం ఆర్మూర్ పసుపు. ఈరోడ్ మంజల్ (ఈరోడ్ పసుపు), వైగావ్ పసుపు, సాంగ్లి పసుపు, లకాడాంగ్ పసుపు, వాస్మత్ హల్ది (పసుపు) %+×% ట్యాగ్ మంజూరు చేయబడ్డాయి, అయితే ఈ 2025 జనవరిలో జార?ండ్లోని సెరైకేలా-ఖర్సావన్ జిల్లా నుండి దరఖాస్తు చేసుకున్న ఖర్సావన్ పసుపు ముందస్తు పరీక్షలో ఉంది. ఈ ప్రాజెక్టుకు నాయకత్వం వహించిన డాక్టర్ సైదయ్య మాట్లాడుతూ, ఇది %+×% రక్షణ స్వదేశీ పంటల సాగును ప్రోత్సహిస్తుందని, జీవవైవిధ్యాన్ని కాపాడటానికి సహాయపడుతుందని అన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్..



**అక్షర కలం/ సత్తుపల్లి:**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల లో నేటి నుండి దసరా సెలవులు నేపథ్యంలో శనివారం బిల్లిపాడు గ్రామం లో ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించిన బతకమ్మ వేడుకల్లో పాల్గొని పాఠశాల చిన్నారులతో కలిసి బతకమ్మ ఆట ఆడుతూ డాన్స్ చేసిన డాక్టర్ మట్టా దయానంద్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలకు, ముఖ్యం గా మహిళ మణులకు ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మట్టా దయానంద్ సత్తుపల్లి నియోజకవర్గం ప్రభుత్వ అధికారుల అందరికి ఈ సందర్బంగా ముందుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు... ఈ కార్యక్రమం లో బిల్లిపాడు కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కిషోర్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు,బిల్లిపాడు గ్రామ కాంగ్రెస్ నాయకులు, తల్లాడ మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..



# నివాసం గల ఇంటికి లాడ్జి, కమర్షియల్ పర్మిషన్ ఎట్లా ఇస్తరు

## చర్యలు తీసుకోవాలని రెడ్డి కాలనీవాసులు కమిషనర్ కు వినతి

**మిర్యాలగూడ సెప్టెంబర్ 20 అక్షర కలం**

మిర్యాలగూడ పట్టణంలోని అసలే ఇరుకు రోడ్లు, అందులో సెట్ బ్యాక్ అస్సలు ఉండదు గృహ అవసరాల కోసం పర్మిషన్లు తీసు కొంటారు వాటి ప్లేస్ లో కమర్షియల్ కాంప్లెక్స్ గా మారుస్తూ బహుళ అంతస్తులు ఏర్పాటుచేసి వాటిని కిరాయికి ఇస్తారు. అసలే ఆ కాలనీలో రోడ్లు చిన్నవి గా ఉన్నప్పటికీ కనీసం పార్కింగ్ కూడా స్థలాన్ని వదలకుండా కట్టడాలు ఏర్పాటు చేయడం వల్ల వాహనదారులకు ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని రెడ్డి కాలనీ వాసులు పోరెడ్డి వెంకటరెడ్డి, అంకతి సత్యనారాయణ, ముత్యా రమేష్, వినయ్ లు శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ కరాచీ బేకరీ సందులో గల రెండో ఇల్లు ను కమర్షియల్ గా మార్చి బ్యాంకు వారికి కిరాయికి ఇస్తూ, బౌహుల అంతస్తులు ఏర్పాటు చేసి లాడ్జి నిర్మాణం కోసం ఏర్పాట్లు పూర్తి చేశారని,దినికి అనుకొని చాలా ఇల్లు ఉన్నాయని, కనీసం పార్కింగ్ ప్లేస్ కూడా లేదని, ఈ లాడ్జి వినియోగంలోకి వస్తే ఈ గల్లీ 24 ఫీట్ల రోడ్డు ఉండడంతో నిత్యం రద్దీగా ఈ రోడ్డు గుండా వాహనాదారులు, రామాలయానికి వచ్చే భక్తులు, కాలనీవాసులు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,నివాస యోగ్యంగా ఉన్న ఇంటిని నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని,వీధిలో నివాసం ఉంటున్న ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చెయ్యాలని కోరారు.



# సమాజంలో మీడియా పాత్ర కీలకం





**మంగపేట, సెప్టెంబర్ 20 ( అక్షర కలం ):**

నేటి సమాజంలో మీడియా పాత్ర ఎంతో కీలకమని మంగపేట ఎస్సై టీ. వీ. ఆర్. సూరి అన్నారు. శనివారం మంగపేట పోలీస్ స్టేషన్ లో మండలంలోని జర్నలిస్టులతో ఎస్సై టీ. వీ. ఆర్. సూరి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న తప్పులను మీడియా ద్వారా చూపించినప్పుడే వాటిని సరిదిద్దుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. వాస్తవాలను వెలుగులోకి తెచ్చినప్పుడే మీడియా విలువ పెరుగుతుందని అన్నారు. అవాస్తవాలు, తప్పుడు సమాచారంతో మీడియాలో న్యూస్ వస్తే అలాంటి మీడియా విలువ సమాజంలో తగ్గుతుందని అన్నారు. ఈ సమావేశంలో మంగపేట సెకండ్ ఎస్సై సురేష్, ట్రైనీ ఎస్సై శ్రీకాంత్, మంగపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది, మండలంలోని జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్ గారి తల్లి గారు తిరునగర్ మల్లీశ్వరమ్మ గారి చిన్న కర్మ కార్యక్రమానికి హాజరై , ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు,





**మిర్యాలగూడ సెప్టెంబర్ 20 అక్షర కలం :**

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు వనమ వెంకటేశ్వర్లు , మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ నేతలు , తదితరులు పాల్గొన్నారు .

# తీరొక్క పూలతో పూజలు

**ఘనంగా బతుకమ్మ పాటలతో హోరెత్తిన అభ్యాస్ ప్రైమరీ స్కూల్**

**ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు**

**మిర్యాలగూడ సెప్టెంబర్ 20 అక్షర కలం**

మిర్యాలగూడ పట్టణంలోని బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో.. బంగారు బతుకమ్మ ఉయ్యాలో.. అంటూ ఎంగిలి పూల బతుకమ్మ వేడుకను' అభ్యాస్ ప్రైమరీ స్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు అభ్యాస్ స్కూల్ డైరెక్టర్ వంగాల నిరంజన్ రెడ్డి పుష్పలత ముఖ్య అతిథులుగా ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంగేడు, గునుగు, బంతి, పట్నం బంతి, పట్టుకుచ్చు, తామర పువ్వు, గుమ్మడి పువ్వులతో బతుకమ్మలను చిన్నారులు అందంగా అలంకరించారు. 'ఒక్కేసి పువ్వేసి సందమామ ఒక్క జాములో సందమామ%ో%, 'చిత్తు చిత్తూల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా.. అందాల బొమ్మ దొరికెనమ్మో ఈ వాడలోన' అంటూ బతుకమ్మ పాటలతో చిన్నారులు హోరెత్తించారు. దుర్గాదేవి నవరాత్రులు విశిష్టతను తెలిపే విధంగా చిన్నారులు అమ్మవార్ల వేషధారణలతో చక్కటి ప్రదర్శన చేశారు. అనంతరం చిన్నారులను వంగాల నిరంజన్ రెడ్డి పుష్పలత అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హీన్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్‌లో బతుకమ్మ సంబరాలు





**అక్షర కలం, సెప్టెంబర్, 20 హుస్నాబాద్:**

తెలంగాణలో అతి ముఖ్యమైన పండగలలో బతుకమ్మ చాలా విశిష్టమైన పండుగ ఈ పండుగను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ లో విద్యార్థినులు మరియు మహిళా సిబ్బంది ముందస్తుగా కళాశాలలో ఘనంగా బ్రతుకమ్మ సంబరాలను నిర్వహించారు. దేవుని పూజకు పూలను వాడుతాము అలాంటి పూలను దేవతగా పూజించే పండుగనే బతుకమ్మ. ఈ సంబరాలలో భాగంగా యావత్తు తెలంగాణ ప్రకృతిని, ప్రకృతిలోని పూలను ఒక క్రమ పద్ధతిలో బతుకమ్మ లాగా పేర్చి పూలను పూజించేటటువంటి ఒక ఘనమైన సంస్కృతి తెలంగాణ సాంప్రదాయంగా, ఆచారంగా ఎంతో కాలం నుండి కొనసాగుతుంది బతుకమ్మ అంటేనే తెలంగాణ, తెలంగాణ అంటేనే బతకమ్మ, ప్రపంచంలో మరెక్కడా లేనివిధంగా తెలంగాణలో బతుకమ్మను గౌరమ్మ లాగా పూజించేటటువంటి ఈ పండుగలో చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయసుల మహిళలు ఎంతో హుషారుగా కొత్తబట్టలు ధరించి ఒక ప్రత్యేకమైనటువంటి ధాన్యాలతో చేసిన వంటలను ముఖ్యంగా "సత్తును ముద్దలను, సత్తుపిండిని" వాయినంగా ఇచ్చి పుచ్చుకోవడం జరుగుతుంది. కళాశాల నుండి విద్యార్థులు రకరకాల పూలను సేకరించి మహిళ లెక్చరర్ల సహాయంతో బతుకమ్మలను పేర్చి సంబరాలను నిర్వహించినందుకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మహిళా సిబ్బందికి మరియు విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలియజేశారు, బతుకమ్మ పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు తెలియచెప్పడం జరిగింది. అలాగే శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలోని అన్ని కళాశాలలకు దసరా సెలవులను ఈనెల 21 నుండి అక్టోబర్ 5 వరకు, అక్టోబర్ ఆరవ తేదీన కళాశాల పునర్ ప్రారంభమవుతుందని ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ బతుకమ్మ సంబరాలను కళాశాల కల్చరల్ కమిటీ ఆధ్వర్యంలో జి. విజయ, డాక్టర్ ఇందిరా నాయన దేవి, డాక్టర్ అనిత, కే. రాజ్యలక్ష్మి, బి. సుధా మాధురి, డాక్టర్ షబీ ఫాతిమా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# ఫ్యామిలీ రెస్టారెంట్ల ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ అధికారులు...



**మిర్యాలగూడ సెప్టెంబర్ 20 అక్షర కలం**






మిర్యాలగూడ పట్టణంలోని పలు రెస్టారెంట్లు కాఫీ సెంటర్ లపై మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి రెస్టారెంట్లు కాఫీ సెంటర్లను తనిఖీ చేశారు. ఇతనికిలో ఆయా వ్యాపార సంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా వ్యాపారాలను ఇస్తున్నట్లు తేలింది వ్యాపారాలు నిర్వహించాలంటే ముందుగా స్థానికంగా ట్రేడ్ లైసెన్స్ మరియు ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తున్నట్లుగా సూచికల బోర్డులు పెడుతూ ఆయా వ్యాపారాలను నిర్వహించాలి అవేమీ పాటించకుండా నిర్వహిస్తున్న వాటిపై కఠిన చర్యలకు మున్సిపల్ సిబ్బంది దిగింది మద్రాస్ ఫిల్టర్ కాఫీని తనిఖీ సీజ్ చేశారు అదేవిధంగా కృష్ణపట్నం ఫ్యామిలీ రెస్టారెంట్ కి 30,000, ఎస్ ఎస్ ఎస్ రెస్టారెంట్ కు 20,000 ,దావత్ బిర్యాని కి 25000 ,ఖలీల్ దాబా కు 30000, శ్రీకృష్ణ ఫ్యామిలీ రెస్టారెంట్ కు 50,000 చొప్పున జరిమాన విధించడం జరిగింది. చిల్ కేఫ్ రెస్టారెంట్ కు షోకాజ్ నోటీసు, టి వనము నోటీసు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా మిర్యాలగూడ మున్సిపాలిటీ ట్రేడ్ లైసెన్స్ ప్రాపర్టీ టాక్స్ కట్టకుండా నేర్పిస్తున్న సాయిరాం మోటార్స్ వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది వారితో పాటుగా ఈ హోటల్ యజమానులకు ట్రేడ్ లైసెన్స్ ప్రాపర్టీ టాక్స్ కట్టకుండా ఉంటున్నందుకు కూడా నోటీసులు చేయడం జరిగింది నోటీసులు జారీ చేయడం జరిగింది. మున్సిపల్ పరిధిలో ఉన్న హోటల్లు అందరు ట్రేడ్ లైసెన్స్ పొందాలి .ప్రాపర్టీ టాక్స్ కట్టుకుంటూ హోటల్స్ లో పరిశుభ్రత కూడిన వాతావరణంలో వ్యాపారం నిర్వహించుకోవాలని చెప్పారువిట్రోస్ సినిమా థియేటర్ తనిఖీ చేశారు వీరికి మున్సిపాలిటీ అనుమతులు లేవని వెంటనే తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు రెస్టారెంట్ తనిఖీలు కమీషనర్ తో పాటు శానిటరీ ఇన్స్పెక్టర్లు వెంకటరమణ రవి ,తేజ, మేనేజర్ జ్ఞానేశ్వరి టి పి ఓ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో ఘనంగా ముందస్తు బతకమ్మ సంబరాలు.

**అక్షర కలం,ఆమనగల్లు :**

ఆమనగల్లు మండల కేంద్రంలోని ఆయా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు.



తెలంగాణ జిల్లాలోని ప్రతి పట్టణం పల్లెల్లో జరగనున్న తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని ఆయా పాఠశాలలో ఉపాధ్యాయులు బతుకమ్మ ఉత్సవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే బతుకమ్మ సంబరాల వేడుకల నిర్వహణపై స్థానికులు ఈ సందర్భంగా విద్యార్థుల ఆట పాటలు అలరించాయి. కార్యక్రమాల్లో పాఠశాల కరస్పాండెంట్ గోలి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ మహమ్మద్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మల్లేష్, కిరణ్, నదియా, శివ,శంకర్, స్వప్న, రత్నకుమారి, మీనా, అరుణ, జమీన్, స్వాతి విజయ, రమ్య, లావణ్య, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## జ్యుడిషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్ లో పాల్గొనే నిమిత్తం నల్గొండ జిల్లాకు వచ్చిన హైకోర్టు జడ్జ్ జస్టిస్ బి .విజయసేనారెడ్డిని

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ

**నల్లగొండ సెప్టెంబర్ 20 అక్షర కలం :**



శనివారం కోర్టు ఆవరణలో ఉన్న అతిథి గృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై జిల్లా కలెక్టర్, హైకోర్టు జడ్జిలు చర్చించారు. జిల్లా కలెక్టర్ వెంట రెవెన్యూ అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్, నల్గొండ ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,డిఎస్పి శివరాం రెడ్డి, తహసిల్దార్ పరశురాం, తదితరులు ఉన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955